# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7, నవంబర్ 2023 16 పేజీలు


## గులాబి జెండా ఎగురవేయాలి




2 లో..

# విప్లవకారుల అడ్డా
# కోల్ బెల్ట్ ఏరియా

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన అసెంబ్లీ నియోజకవర్గం ఒకప్పుడు మేడారం, ప్రస్తుతం రామగుండం నియోజక వర్గం. రాష్ట్ర రాజకీయాలలో అనేక కీలకమైన సందర్భాలలో ఈ ప్రాంతంలోని నేతలు దేశ దిశానిర్దేశం చేసి పలు మార్గన్వేశాలను చూపించారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం ఇక్కడ విధించారు. కొంత కాలం నూటికి నూరు శాతం అమలులో జరిగింది. కోల్‌బెల్ట్ ఏరియాలో కొంత కాలం కల్లు, సారాయి, బ్రాండి, విస్కీ లాంటి వ్యాపారాలు పూర్తిగా నిషేధంలో ఉన్నాయి. అప్పటి సిపిఐఎంఎల్ పీపుల్స్ వార్స్ గ్రూప్ పిలుపు మేరకు ఇలాంటి ప్రజా ఉపయోగకరమైన ఉద్యమాలు జరిగాయి. వీటితోపాటు రామగుండం రూరల్ ఏరియాలో కూడా అప్పుడు పీపుల్స్ వార్ గ్రూప్ ఆర్గనైజేషన్ కూడా బలంగా ఉండేది. రామగుండం మండలం కన్నాల గ్రామం నుంచి పాలకుర్తి, కుక్కలుగూడరు, ముర్మూర్ ప్రాంతాల కేంద్రంగా ఒకటి, రెండు సాయుధ దళాలు కూడా ఉండేవి. చాలా బలమైన నాయకత్వం కూడా కుక్కలగుడూర్ ప్రాంతంలో ఉండేది. ఇక్కడ ఒక జిల్లా కమిటీ కూడా ప్రాతినిధ్యం వహించేది.



2 లో..

నాటి మేడారం - నేడు రామగుండం

1983 నుంచి గోదావరిఖని నాయకులే ఎమ్మెల్యేలు

ఈ సారి పోటీలో నలుగురు అభ్యర్థులు, మూడు పార్టీలు



2 లో..

## డబ్బు వైపు ఉంటారా? ధర్మంవైపు ఉంటారా?

- ఓటుకు రూ.20వేలు ఇచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది
- భారీ మెజారిటీతో బండి సంజయ్‌ని గెలిపించండి
- కరీంనగర్ ప్రజలకు రాజాసింగ్ పిలుపు

కరీంనగర్ ప్రభాతవార్త: ధర్మం కోసం, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పక్షాన ఉంటారా? లేక డబ్బు వైపు ఉంటారా ఓటర్లు, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు

## జిల్లా యంత్రాంగానికి సహకరించాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల వ్యయ, పరిశీలకులు షీల్ ఆశిష్



2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## ప్రారంభించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: బుధవారం నాటికి జిల్లాలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ధాన్యం కొనుగోలు అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.



9 లో..

# విప్లవకారుల అడ్డా కోల్ బెల్ట్ ఏరియా

**మొదటి పేజి తురువాయి..**

అందుకే ఈ నియోజక వర్గంను విప్లవాల ఖిల్లా అని అంటారు. నియోజక వర్గాల పునర్విభజన కాక ముందు ప్రస్తుత రామగుండం, మేడారం (ఎస్సీ) రిజర్వుడు నియోజక వర్గంగా ఉండేది. అప్పులు ఎక్కడో హైదరాబాద్‌లో ఉండే జి.ఈశ్వర్ 1972, 1977లో మేడారం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయ్యాక గోదావరిఖని పట్టణానికి చెందిన మాతంగి నర్సయ్య తొలిసారి 1982లో జరిగిన ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత జరిగిన మధ్యంతర ఎన్నికలలో 1985లో మాలెం మల్లేశం ఎన్నికయ్యారు. ఇక వీరిద్దరి మధ్య 1999 వరకు అంటే దాదాపు ఇరవై సంవత్సరాల పాటు వీరే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. తరువాత 2004లో జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈవ్వర్ ఎన్నికయ్యారు. ఇక ఆ తరువాత అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన ఫలితంగా మేడారం రామగుండం (జనరల్) నియోజక వర్గంగా ప్రకటించారు.

**బిఆర్ఎస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకం...** ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలు అధికార బిఆర్ఎస్ పార్టీకి అత్యంత ముఖ్యమైన ఎన్నికలుగా ప్రముఖులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత రెండు పర్యాయాలు వరుస విజయాలతో రాష్ట్రంలో అధికారంలో కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడవసారి అసెంబ్లీలో మెజారిటీ సాధించి, మూడవ సారి ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధించాలని కెసిఆర్ దళం శత ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ సూచనలు పాటిస్తూ ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోరుకంటి చందర్ ఉన్నారు. రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ రామగుండంలో ఎమ్మెల్యేగా కొంత వరకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత, కోర్టు భవనాల నిర్మాణం, రిజిస్ట్రేషన్ సబ్ డివిజన్ కార్యాలయం తదితర అభివృద్ధి సాధించారు. ఈ సారి గెలిపిస్తే మరింత అనుభవంతో మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

**గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ...** రామగుండం నియోజక వర్గంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది. 1989 తర్వాత జరిగిన ఏడెనిమిది ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలైంది. ఈసారి ఎలాగైనా గెలిచిన తీరాలనే కసితో ఉన్నారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. దాదాపు 35 సంవత్సరాల కాలంగా ఓపికతో ఉన్నారు. ఒక ఈసారి మాత్రం గెలిచి తీరుతామని చెప్పుచున్నారు. అయితే ఈ సారి ఎన్నికల ప్రచారంలో స్వయంగా రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలి రాజ్‌ఠాకూర్ స్వయంగా ప్రతి అంశాలను పరిశీలిస్తున్నారు. ఇంకొక చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే ఈ సారి ఎన్నికల్లో రాజ్‌ఠాకూర్ ప్రజలను మాత్రమే నమ్ముకున్నారు. ఇందులో భాగంగా గత ఎనిమిది నెలలుగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి మాట్లాడుతూ అందరికీ దగ్గరయ్యారు. ఇక ఆయనతోపాటు ఆయన కార్యకర్తలు, ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేటర్లు, ప్రధాన బాధ్యతలు స్వీకరించారు. ఇక గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్నారు.

**గెలుపు కోసం పార్టీ కోసం భాజాపా అభ్యర్థినిగా కందుల సంధ్యారాణి...** వాస్తవానికి కందుల సంధ్యారాణి నిన్న మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు. ఆమె ప్రస్తుతం పాలకుర్తి జడ్పిటిసి సభ్యురాలు, పార్టీలో ఆమె నాయకత్వానికి స్థానిక నాయకులు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఆమెకు బిఆర్ఎస్ పార్టీ పట్ల విసుగు చెంది పార్టీకి రాజీనామా చేసి, భవిష్యత్ రాజకీయంపై దృష్టిలో ఉంచుకొని బిజెపిలో చేరారు. ఒక మంచి క్రమశిక్షణ కలిగిన జాతీయ రాజకీయ పార్టీని ఎంచుకున్న కందుల సంధ్యారాణి నిర్ణయాన్ని చాలా మంది ప్రశంసించారు. ఆమెకు ఈ సారి పార్టీ కార్యకర్తలు సహకరిస్తే పార్టీలో ఆమె నిలబడ గలిగితే సంధ్యారాణికి ఉజ్వలమైన రాజకీయ భవిష్యత్ ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

**సొమారపు సత్యనారాయణకు ఆఖరి పోరాటం...** రామగుండంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణకు ఇది ఆఖరి పోరాటం అని ఆయన ప్రకటించారు. రాజకీయంగా అరంగేట్రం చేసాక రామగుండం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ తరువాత ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, మరోసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఈసారి ఆయన బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తారని భావించగా, ఆయన హఠాత్తుగా బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలలో టికెట్ కోసం ప్రయత్నాలు చేసి, చివరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ సారి జరిగే ఎన్నికల ఫలితాలపై ఆయన రాజకీయ భవిష్యత్ ఆధార పడి ఉంటుందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు.

**బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ..** 2009లో ఉమ్మడి అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయాడు. 2014లో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణపై 2224 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2018లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి సింహం గుర్తుతో పోటీ చేసి సమీప బిఆర్ఎస్ అభ్యర్థి సొమారపు సత్యనారాయణపై 26వేల మెజారిటీతో గెలుపొందినాడు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్..** 2014లో స్వతంత్ర అభ్యర్థిగా, 2018లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు సైతం నిర్వహించారు.

**స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణ ..** రామగుండం మున్సిపల్ చైర్మన్‌గా 1998 నుంచి 2004 వరకు ఉన్నారు. 2009లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌పై ఓటమి పాలయ్యారు.

**బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి ..** రామగుండం ఎంపిటిసి, ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించారు. పాలకుర్తి జడ్పిటిసి సభ్యురాలిగా ప్రస్తుతం ఉన్నారు. బిజెపి అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు.

# డబ్బు వైపు ఉంటారా? ధర్మంవైపు ఉంటారా?

**మొదటి పేజి తురువాయి..**

అవినీతి, అక్రమాలతో వేల కోట్లు సంపాదించి ఓటుకు రూ.20వేలు పంచేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు. సోమవారం కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ తరుపున బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా రాజసింగ్ కరీంనగర్ పర్యటించారు. సంజయ్ నామినేషన్ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుండి వేలాది మంది యవకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజసింగ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పెద్దన్న బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు.





సీఎం కేసీఆర్‌ను గద్దె దించేందుకు బండి సంజయ్ కంకణం కట్టుకుని 15 వందల కిలో మీటర్ల పాదయాత్ర చేశారని తెలిపారు. బండి సంజయ్ పోటీ చేస్తున్నడని తెలియగానే దారుస్సలాం పోయి సలాం చేశారని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఓటమి ఖాయమైంది. నియోజకవర్గం నుండి తప్పుకుంటే మంచిదనీ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. గంగుల అవినీతికి అంతులేకుండా పోయిందన్నారు. గుడి, బడి, గ్రానైట్ సహా ఎందులో చూసినా అవినీతే వ్యాఖ్యానించారు. బండి సంజయ్ వ్యక్తి కాదని, ఓ శక్తి అని ఆ శక్తి మీద పోటీ చేయాలంటే ప్రత్యర్థులు డబ్బు బలంతో ఆశచూపుతారనీ అన్నారు. కరీంనగర్ ఓటర్లకు దండం పెట్టి కోరుతున్నా, మీకు డబ్బు ముఖ్యమా? ధర్మం ముఖ్యమా? ఆలోచించండని కోరారు. ధర్మంవైపు నిలబడ్డ బండి సంజయ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓటుకు 20వేలు ఇచ్చేందుకు గంగుల సిద్ధమైయ్యాడని ఆరోపించారు. ఆ డబ్బుతో 5 ఏళ్లు బతకగలరా? ప్రజలు ఆలోచించాలన్నారు. ఒవైసీకి కరీంనగర్ ఎంఐఎం అభ్యర్థిని పోటీ చేయించే దమ్ముందా అని ప్రశ్నించారు. వారికి చేతగాక ఇంకో వ్యక్తికి మద్దతిస్తున్నరా అని అన్నారు. మైనార్టీలు ఒకసారి ఆలోచించండి ట్రిపుల్ తలాఖ్ తెచ్చి ముస్లిం మహిళలు గర్వపడేలా చేసింది బీజేపీ అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సంజయ్ కోసం పనిచేసి బంపర్ మెజారిటీతో గెలిపించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబి జెండా ఎగురవేయాలి

**- మీ ధైర్యంతోనే రాష్ట్రంలో తిరుగుతున్నా - మీ కండ్ల ముందరే అభివృద్ధి కనిపిస్తోంది**

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్**



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 06, ప్రభాతవార్త :** సిరిసిల్ల ప్రజల ధైర్యంతోనే రాష్ట్రంలో ప్రచారం నిర్వహిస్తున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, కాంగ్రెస్ నాయకులు కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ నాధైర్యం మీరేనని నన్ను కాపాడుకుంటారనే నమ్మకంతో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తిరిగి పార్టీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో తిరుగుతున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతో పాటు కొద్దిగా మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాలు వస్తాయని నాలుగు నియోజవర్గాలలో గులాబి జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేసిఆర్ నాయకత్వంలో జిల్లాలో అభివృద్ధి ఎలా జరిగిందో మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు. జిల్లాలో ఎటు చూసిన పచ్చదనం, సాగు, తాగు నీరు, సమృద్ధిగా కరంట్, మెట్ట ప్రాంతంలో ఈ రోజు సుభిక్షంగా పంటలు పండుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కెటిఆర్ తెలిపారు. కెసిఆర్ పరిపాలనలో కులాల మీద కుంపట్లు పెట్టలేదని, మతం పేరిట మంటలు పెట్టే ప్రయత్నం చేయలేదని, ప్రాంతం పేరిట పంచాయితీలు పెట్టలేదన్నారు. అభివృద్ధి అనే ఒక మంచి ఆలోచనతో అభివృద్దే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన అందించడం జరిగిందన్నారు. తిరిగి కెసిఆర్‌ను సిఎంగా గెలిపించుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ నుంచి ఎవరెవరినో తీసుకొచ్చి కొత్తగా దించుతారని అంటున్నారని సిరిసిల్ల ప్రజలు తనను కాపాడుకుంటారని తెలిపారు. ఎన్నికలు అనగానే ఆగం కావద్దని చిల్లర మాటలకు లొంగిపోవద్దని మన బతుకు బాగు చేసిన కెసిఆర్ తప్ప ఎవరిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. నిన్ననే విరాట్ కోహ్లి సెంచరీ కొట్టాడని మనం కూడ ఎన్నికల్లో సెంచరీ కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వంద సీట్లు దాటి కెసిఆర్ తిరిగి సిఎం కావాలని అది సిరిసిల్ల నుంచే నాంది కావాలని కెటిఆర్ తెలిపారు. పార్టీ తిరిగి అధికారంలోకి రావాలనే ఇతర ప్రాంతాలలో తిరుగుతున్నానని నా ధైర్యం మీరేనని రాజుగారి పాలకథ చేయవద్దని నవ్వుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, నాయకులు బాజిరెడ్డి గోవర్దన్ రెడ్డి, దరువు ఎల్లన్న, చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు

# జిల్లా యంత్రాంగానికి సహకరించాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతతో ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని,ఎన్నికలకు సంబంధించిన రూల్స్,నిబంధనలు ప్రతి ఒక్కరు చదవాలని,ప్రతి విషయం తెలుసుకోవాల్సి ఉండాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని, అంతకంటే మించితే డిస్ క్వాలిఫై అవడం జరుగుతుందని తెలిపారు.సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు.ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7780137501 లేదా సంబంధిత మేయిల్‌కు తెలియపరచవచ్చని అన్నారు.జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ సి విజిల్‌పై జిల్లాలో స్వీప్ కార్యక్రమం క్రింద విస్తృత ప్రచారం నిర్వహించామని,జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు,యువతకు ఆప్‌పై అవగాహన కల్పించి సుమారు 15 వేల మంది సి విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.అంతకుముందు జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,అదనపు ఎస్పీ ప్రభాకర్,ఇతర శాఖల అధికారులు,నోడల్ అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో మహిళా నాయకత్వాన్ని తీసుకు రావాలి

**- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో మహిళా నాయకత్వాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఉందని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. 41వ డివిజన్ హనుమాన్ నగర్‌లోని మహిళలతో ఆమె సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. అలాగే మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో బిజెపిని గెలిపిస్తే అన్యాయం, అవినీతి లేకుండా పాలన అందిస్తానని అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల పేరుతో ఈ ప్రాంత నాయకులు ఎంతో మంది వద్ద డబ్బులు తీసుకొని మోసం చేశారని, వారి ఆత్మహత్యలకు కారణం అయ్యారని విమర్శించారు. అలాంటి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. తనకు ఒకసారి అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు



కొండపర్తి సంజీవ్, మెరుగు హనుమంతు గౌడ్, గాండ్ల ధర్మపురి, జక్కుల నరహరి, ముకిరి రాజు, మహావాది రామన్న, మాతంగి రేణుక, గోపగోని నవీన్‌తోపాటు తదితరులున్నారు.

# పని తీరు చూసి పట్టం కట్టండి

**- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**



పాలకుర్తి, ప్రభాతవార్త.

నాయకుల ప్రతిభ, పని తీరును చూసి ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ శాసన సభ్యుడు సోమారపు సత్యనారాయణ బసంతనగర్‌లో పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బసంతనగర్ చౌరాస్తాలో ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శాసన సభ ఎన్నికల్లో తననే గెలిపించాలని కోరడం లేదని, ఎన్నికల రంగంలో నిలిచిన నాయకుల పని తీరును, వారి సామర్థ్యాన్ని గుర్తించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన వారికి సూచించారు. తాను రామగుండం నియోజక వర్గానికి ఎంతో సేవ చేశానని, మున్సిపల్ చైర్మన్‌గా గోదావరిఖనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చానని పేర్కొన్నారు. తాను గతంలో పాలకుర్తి మండలానికి తీసుకు వచ్చిన అభివృద్ధి పనులు తప్ప ప్రస్తుత నాయులు చేసిందేమీ లేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే కావాలనేటువంటి తపన అందరికీ ఉంటుందని, మాయ మాటలతో మభ్య పెట్టేందుకు నాయకులు మీ వద్దకు వస్తుంటారని, కానీ ఎవరైతే బాగుటుందనేటువంటి ఆలోచన చేసి మీ ఓటు వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో కన్నాల క్వారీ కార్మికులకు ఉపాధి లేకుండా పోతే తాను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కన్నాల క్వారీలను తిరిగి తెరిపించానని అన్నారు. అంతేగాకుండా బసంతనగర్ నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లే రహదారిని కూడా తానే తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు నాయకులు చేసే వాగ్ధానాలు చూస్తే నవ్వొస్తుందని, వారెవరికి కూడా ప్రజలపై, అభివృద్ధి పనులపై ప్రేమ లేదని సోమారపు సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన సోమారపు సత్యనారాయణ వర్గీయులు పత్తి సంజీవ్, మాదాసి రాజేశం, నాగరాజుతోపాటు సోమారపు లావణ్య, పెద్ద ఎత్తున మహిళలున్నారు.

# ఇంట్లోకి చొరబడి కళ్లలో మట్టికొట్టి బంగారు గొలుసు చోరీ

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం గరిమెళ్ల సౌజన్య ఇంటిలోని పూజగదిలో పూజచేసుకుంటున్న సమయంలో మాస్కు ధరించిన గుర్తు తెలియని దుండగుడు ఇంట్లోకి చొరబడి ఆమె కళ్లలో వెంట తీసుకెళ్లిన మట్టికొట్టి మెడలోని 2 తులాల నర బంగారు పుస్తెల త్రాడు లాక్కొని ఇంటి వెనుకగోడ దూకి పారిపోయాడు.ఆమె భర్త సురేష్ వెల్గటూర్ మెయిన్ రోడ్డు వద్ద వ్యాపారరీత్యా షాప్‌కు వెళ్లడంతో ఇంట్లో ఆమె ఒకతే ఉంది.హటాత్తుగా జరిగిన పరిణామం నుండి తేరుకునే లోపే దొంగ పనిముగించుకొని పారిపోయాడు.చోరికి గురయ్యిన బంగారు గొలుసు విలువ 2 లక్షల పైచిలుకు ఉంటుందని తెలిసింది.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై శ్వేత సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించి డాగ్ స్క్వాడ్‌ను రప్పించి దుండగుని ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజక్కపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం

వెల్గటూర్,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం రాజక్కపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ బోడకుంటి రమేష్,ఉపసర్పంచ్ మంగ శేఖర్,మర్రి పోచయ్య, భూరగడ్డ సంతోష్,బొడ్డు సంతోష్,పత్తిపాక మనోహర్,సురేష్,లాశెట్టి వెంకటేష్, బొడ్డు రమేష్, లక్ష్మణ్, రజినీకాంత్, బాబు, రాజేంధర్, మధు, కిషన్, నవీన్, మహేష్,రవితేజ,చందు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తా

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఐఎన్‌టియుసి ఆర్జీ 1 జనరల్ బాడీ సమావేశాన్ని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు కోసం ఒక్కో కార్మికుడు సైనికునిలా పని చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం చారిత్రాత్మకం అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఇక్కడ ప్రజలకు, కార్మికులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కాంగ్రెస్ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ఇన్‌కంట్యాక్స్ రద్దు, కార్మికుల సొంతింటి కల నెరవేరుతుందని, అధిక మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సదానందం, నరసింహారెడ్డి, ధర్మపురి, పాతపల్లి ఎల్లయ్య, వడ్డేపల్లి దాస్, వికాస్ కుమార్ యాదవ్, అక్బర్ అలీ, ముస్తాఫా, తిప్పారపు శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, పోచయ్య, మార క్ండేయ, కొత్త సత్యనారాయణ రెడ్డి, జగన్మోహన్, సాగర్, గుండేటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# శిశువు మృతదేహం లభ్యం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో శిశువు మృతదేహం లభ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. న్యూ అర్బన్ కాలనీలోని చెట్ల పొదల్లో కడుపు భాగం వరకు కుక్కలు, పందులు పీకుతున్న మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిశువ మృతదేహం ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పడేశారు అనే కోణంలో విచారణ వేగవంతం చేస్తామని సిఐ తెలిపారు.

# 26, 27 వార్డులో బీజేపీ నాయకుల ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 26, 27వ వార్డులోని 178, 179బూత్‌ల అధ్యక్షులు చిరుమల్ల జయశ్రీ, పోతుగంటి అరుణ ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ.. ఇంటింటికి అరవింద్ అన్న నినాదంతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్జీతో ధర్మపురి అరవింద్‌ను గెలుపించి, అసెంబ్లీకి పంపాలని కోరారు. కుటుంబ రాజకీయాలకు స్వస్తి పలికి ప్రశ్నించే దమ్మున లీడర్ అరవింద్ విజయానికి కృషి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఇంచార్జీ డాక్టర్ యాదగిరి బాబు, శీలం వేణు, పీసరి నర్సయ్య తిరుమల వాసు, కౌన్సిలర్స్ మాడవేని నరేష్, పెండెం గణేష్, నాయకులు చిరుమల్ల ధనుంజయ్, పోతుగంటి శ్రీనివాస్, రఘుపతి, సాగర్, సంతు, ఉదయ్, సాయికృష్ణ, నవీన్, రంజిత్, పద్మావతి, స్వప్న, గాయిత్రి, లత, బీజేపీ, బీజేవైయం నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన మైనార్టీ గురుకులాల విద్యార్థులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మైనార్టీ గురుకులాల సొసైటీ ఆద్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్దాయి స్పార్క్ ఫెస్టు-23 లో మండల కేంద్రానికి చెందిన మైనార్టీ గురుకులపాఠశాల ,కళాశాలకు చెందిన 5 గురు విద్యార్దులు పాల్గోని అందులో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్దాయిలో రెండు బహుమతులను మైనార్టీ గురుకులాల కార్యదర్శి బి.షఫీఉల్లాహ్ చేతుల మీదుగా అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టీ సంపత్ తెలిపారు.పాటల పోటీలో తొమ్మిదవ తరగతి విద్యార్ది షేర్‌ఖాన్ కు ప్రథమ,క్విజ్ పోటీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్ది జి.రిత్విక్ కారుణ్యకు ద్వితీయ బహుమతి సాదించారన్నారు.ఈ సందర్భంగా విద్యార్దులను ప్రిన్సిపాల్ పిడిశెట్టీ సంపత్,అద్యాపకులు,ఉపాద్యాయులు అబినందించారు.

# యువకులు బిజెపిలో చేరిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన 30 మంది యువకులు భారత ప్రధాని మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్,బూత్ అధ్యక్షుడు అరుముల్ల రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి.కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షుడు కొండ రవితేజ, దినేష్, నవనీత్, సంతోష్, మధు, వెంకటేష్, నీరజ్, వేణుగోపాల్, మహేష్, గంగాధర్, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంజయ్‌కుమార్ గెలుపు ఖాయం

కోరుట్ల, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ గెలుపు ఖాయమని సంజయ్ కుమార్ సతీమణి కల్వకుంట్ల దీప్తి అన్నారు. కోరుట్ల పట్టణం లోని 22 వార్డులో ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు ఆదే శాల మేరకు బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకై ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థించారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ఎమె ్మల్యేగా కల్వకుంట్ల సంజయ్‌కు గెలువాలంటూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రకాశంరోడ్, ఝాన్సీ రోడ్‌కు ప్రాంతాలకు చెందిన పలు పార్టీలకు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కౌన్సిలర్స్ ఆడెపు కమల, బట్టు రాధిక, యాటం పద్మ, బలిజ పద ్మ, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పిడుగు రాధసందయ్య, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, ఇప్ప మంగరాజేందర్, మల్లారెడ్డి, ఎంపీటీసీలు సుభాష్‌రెడ్డి, ప్రియాంకసురేష్, సుభాష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రియాజ్, నాయకులు గుగ్గిళ్ల సురేష్‌రెడ్డి, నత్తి రాజ్‌కుమార్, సందె శ్రీపతి, ఎండి. అతిక్, ఎండి. అర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను,సృజనాత్మకతను పెంపొందిచుకోవాలి

**-వాగేశ్వరీ కళాశాల జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

విద్యార్థులు నైపుణ్యాలను ,సృజనాత్మకతను పెంపొందించుకోవాలని వాగేశ్వరీ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ .గండ్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రామకృష్ణా కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ ఈసీఈ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ యూజింగ్ ఆర్డినో అనే అంశం పై గెస్టులెక్చర్ సెన్సార్ మల్లేశం ద్వితీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఆర్డినో ప్రాము ఖ్యతను వివరిస్తూ వివిద రకాలైనా సెన్సార్, డీసీ మోటర్స్ , ఎల్‌సీడి డిస్‌ప్లే, బజ్జర్ పరికరాలను ఎలా అనుసందానం చేయాలో వివరించారు. అలాగే ఆర్డివో ప్రోగ్రామింగ్, కోడింగ్ విదానం, అప్‌లోడ్ ఆర్డినోఐడీ సాఫ్ట్‌వేర్ ఎలా చేయాలో తెలపారు. అలాగే టింకర్ కార్డు సహాయంతో ఆన్‌లైన్‌లో సిములేషన్, బేసిక్ ఎల్ఈడీ బ్లింకింగ్ ప్రోగ్రాంలను విద్యార్థులు వివరించారు. ఈ కార్య క్రమంలో జాయింట్ సెక్రటరీ డా. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి. హెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన నవజ్యోతి పాఠశాల విద్యార్థులు



కోరుట్ల, ప్రభాతవార్త

31వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో రాష్ట్ర స్థాయికి పట్టణంలోని నవజ్యోతి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుజాతసుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.స్రవంతి, దీక్షతలు ఎంపికయ్యారని, వీరికి డీఈఓ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, సైన్స్ ఆఫీసర్ బాజోజి శ్రీనివాస్, సైన్స్ కోఆర్డినేటర్ మత్స్య రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందుకున్నారు. .

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త

పట్టణంలోని లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం క్లబ్ నాయకులు కుందారపు మహేందర్-ప్రేమలత, రేకుర్తి కంటి వైద్య చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు కొండా వేణుమూర్తి చిదుర సురేష్ సహకారంతో మండలంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 96మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన 35మందిని గుర్తించి కాటరాక్ట్ సర్జరీ చేయుటకు రేకుర్తి ఆస్పత్రి స్వంత బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు కొండబత్తిని క్రిష్ణ-రాధిక, ఉషాకిర్, ప్రవీన్‌కుమార్, రఘు, ధనుంజయ్, శ్రీనివాస్, గుణాకర్, శ్రీనివాస్, శ్రీలత, హిమబిందు, గాయత్రి, జితేందర్, నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 16వ వార్డుకు చెందిన సుమారు 20మంది యువకులు, పట్టణంలోని హాజీపుర 2 వార్డులో ఎన్‌జీఓ నాయకులు ముజిబ్ ఉర్ రహ్మాన్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీం, రిజ్వాన్, సాజిద్, ఆదిల్, అక్రమ్, అకీల్, ఇర్ఫాన్, సిరాజ్, హమీద్, అతర్, ఇస్మాయిల్, ఫిరోజ్, ఖలీద్, జున్ను, సమీ, హసన్న, గంగాధర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాసారం యువకులు

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త

మండలంలోని కాసారం గ్రామానికి చెందిన సుమారు 60మంది యువకులు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గృహంలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు చేసిన భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మూడో సారి కేసీఆర్‌ను సీయం చేయాలని కోరారు. అలాగే మండలంలోని బీమారం, రంగాపూర్ గ్రామాలకు చెందిన అంబేద్కర్ మాల యువజన సంఘ సబ్యులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ కొప్పర లింగారెడ్డి, మాజీ సర్పంచ్ జలేందర్‌రెడ్డి, ఉప సర్పర్ సాయిరావు, నాయకులు చిట్యాల రమేష్, సాయి, చీటి వెంకటేశ్వర్‌రావు, అంగడి ఆనంద్‌ఉమార్, బూర్గుల ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి పీఏసీఎస్ అధ్వర్యంలో మోహన్ రావుపేట, చిన్నమెట్‌పల్లి గ్రామంలో పీఏసీఎస్ కోనుగోలు కేంద్రాలను డీసీఓ సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. మోహన్‌రావుపేట ఐకెపి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యన్ని కేంద్రానికి తీసుకొచ్చి మద్ధతు ధర పోందాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సంతోష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అధ్వర్యంలో 45 మంది యువకులకు పార్టీ కండువాలు కప్పి అహ్వానించారు. కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు మద్దతు తెలుపుతూ పార్టీ గెలుపు కోసం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త

సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ఫార్టిసిపేషన్ ప్రొగ్రాం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘ సభ్యులకు ఓటరు అవగాహన కార్యక్రమం మెప్మా భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఓటు హక్కు అంతా వినియోగించుకోవాలని, ఓటరు హెల్ఫ్ లైన్ ఆఫ్ డౌన్లోడ్ చేసి ఎన్నికల సంఘం సేవలు పొందాలని తెలిపారు. మెప్మా ఏఓ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పోలింగ్ శాతం పెంచుటకు ఓటరు ఎక్కడ ఉన్నా పోలింగ్ ప్రాంతానికి చేరుకొని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఎన్నికలలో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ప్లకార్డులతో ర్యాలీ ప్రారంభించి, బస్టాండ్ మీదుగా ముఖ్య ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళ పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్‌పార్టీలోకి 50 మంది మహిళలు చేరిక



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణ 48వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని 2014 తర్వాత కొత్తగా బిడిలు చేస్తున్న మహిళలకు ఫించన్ సౌకర్యం కలిపించడం లేదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం రేషన్‌కార్డు ఇవ్వలేని పరిస్థితి.2014లో జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఏర్పడిన అనంతరం మహిళలకు ఉపాధి కల్పించాలని జ్యూట్ బ్యాగ్ శిక్షణ,కుట్టు మిషన్ పంపిణీ చేసి మహిళలకు అండగా నిలిచారని తెలిపారు.ఇప్పుడున్న ప్రభుత్వం నాయకులు మహిళల సంరక్షణ ఉపాధి ఏ మాత్రం ఆలోచన చేయడం లేదని అన్నారు.కనీసం రేషన్‌కార్డు కూడా కల్పించలేకపోయారని,కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతోనే నూతన రేషన్‌కార్డుతో పాటు గతంలోల రేషన్‌కార్డుపై తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ సామాన్య ప్రజానీకం మహిళల సంక్షేమం కోసం ఆలోచిస్తుందని కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు మహిళల సంరక్షణ పెద్దపీట వేసిందని తెలిపారు.మహాలక్ష్మి పథకంతో ప్రతి వివాహిత గృహినికి 2500 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ఆలోచించి మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు.మహాలక్ష్మి పథకంతో పాటు చేయూతతో వృద్దులకు ఒంటరి మహిళలకు 4000 పెన్షన్ గృహజ్యోతి పథకంతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

## రాజారాంపల్లి ఎంపిటిసిని పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కెటిఆర్



ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి ఎంపిటిసిని బిజెపి జిల్లా ఉపాధ్యాక్షుడు గాజుల మల్లేశం,వార్డు సభ్యులు,మాజీ ఉపసర్పంచ్ దుర్గం లింగయ్య,ధర్మపురి నియోజకవర్గ స్థాయి నాయకులు 100 మంది యువత మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా కెటిఆర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో ఉంటారని మంత్రి కెటిఆర్ అన్నారు.

# బిజెపి అభ్యర్థి శ్రావణి ఇంటింట ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణంలోని స్థానిక 5,6వ వార్డులలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యసించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు,సిరికొండ రాజన్న,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మమత,మల్లీశ్వరి,పుష్ప,చామంతి,భానుప్రియ,మాడిశెట్టి మల్లేశం,గాదాసు రాజేందర్,కొక్కిన సత్యం,శ్రీనివాస్‌గౌడ్,రవితేజ,శంకరన్న,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శత చండీ యాగం



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ప్రముఖ పౌరాణిక,వేద పండితులు,బ్రహ్మశ్రీ తిగుళ్ళ విమశర్మచే పద్మనాయక కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా,అత్యద్భుతంగా,సాగి పోతున్న శత చండీ యాగం వందలాది భక్తులు పూజల్లో కూర్చుని పూజలు చేస్తుండగా,వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా,నభూతో నభవిష్యతి అనే విధంగా సాగిపోతుంది.ప్రముఖ జ్యోతిష్య,వాస్తు,పౌరాణిక,వేద పండితులు,యజ్ఞం యొక్క ప్రత్యేకతలు,ప్రాముఖ్యం,గురించి ప్రతిరోజు ఎన్నో అంశాలు తెలుపుతున్నారు.60 మంది పురోహితులు ఒక వైపు యజ్ఞ క్రతువు,మరోవైపు వేద పఠనం,పూజ కార్యక్రమం సేవల్లో వున్నారు.రాజకీయ నాయకుల తాకిడి ప్రారంభమయింది.

# గొర్రెలు,మేకలకు వ్యాధి నివారణ టీకాలు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలం రాజేశ్వరరావుపేట గ్రామంలో గొర్రెలు,మేకలకు పారుడు రోగం వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారి డా.మనీషా పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంను జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.3 నెలల పైబడిన ఎన్ని గొర్రెల మేకల్లో టీకాలు వేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.అనంతరం బండలింగాపూర్‌లో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద మంజూరు అయిన గొర్రెల షెడ్‌ను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవీంధర్,మురళి,మోహన్,దిలీప్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా-ఆదరించండి

## చొప్పదండి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొడిగె శోభ



కొడిమ్యాల,ప్రభాతవార్త :
గడపగడపకు బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడిమ్యాల మండలం పూడూర్,ఆరెపల్లి,నమిలికొండ,శ్రీరాములపల్లి,గోపాల్‌రావుపేట్ గ్రామాల్లో చొప్పదండి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొడిగె శోభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటరును ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ గతంలో నేను చేసిన అభివృద్ధి పనులు తప్పా ఇప్పటి వరకు ఏ గ్రామాలు అభివృద్ధి చెందలేదని అన్నారు.నాకు మరోసారి అవకాశం ఇస్తే చొప్పదండి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.బిజెపి ఎన్నికల మెనిఫెస్టోలో ఉచిత వైద్యం,ఉచిత విద్య అందిస్తామని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందింది అంటే అది కేంద్ర ప్రభుత్వం నిధులతోనే మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీంధర్‌రెడ్డి,బిజెపి మండల నాయకులు డబ్బు గౌతమ్‌రెడ్డి,సురుగు శ్రీనివాస్,శ్రీనివాస్‌రెడ్డి,ఉప్పుగుండ్ల గోపాల్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి,కుంట కృష్ణవేణి,అశోక్,అంకం పద్మ,బుచ్చి రాములు,గోల్కొండ రాజు,పెద్ది శ్రీను,బైరి హరీష్,కడారి మల్లేశం,నాగరాజు,సాయిబాబా,అరుణ్,రవి,శ్రీనివాస్‌చారి,మల్లేశం,శోభన్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# జిల్లా స్థాయి ఎంపిక పోటీలు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి వివేకానంద మినీ స్టేడియంలో జిల్లాస్థాయి పాఠశాలల క్రీడల్లో భాగంగా అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు బాస్కెట్‌బాల్ హ్యాండ్ బాల్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మిరామ్ నాయక్ తెలిపారు.ఇందులో మూడు క్రీడల్లో కలిపి 450 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు.ఈ ఎంపిక పోటీల నిర్వహణలో బిడిలు పిఈటిలు విశ్వప్రసాద్ నిరంజన్ అశోక్ కృష్ణప్రసాద్, పుష్పలత, అజయ్, సాగర్, వేణు,వెంకటలక్ష్మి,మల్లేశ్వరి,విజయ,దయాకర్,తిరుమలేష్‌లో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకే పార్టీలో చేరికలు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం,జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేందుకే వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల అర్బన్ మండల తిప్పన్నపేట్ గ్రామానికి చెందిన ఉప్పులేటి కిషోర్యా,వారి మిత్రులు 30 మంది యువకులు బిఆర్ఎస్ యూత్ నాయకుడు దావ సురేష్ ఆధ్వర్యంలో చేరగా వీరికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మాజీమంత్రి రాజేశంగౌడ్,బిఆర్ఎస్‌పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్,వాసాల వెంకటేశ్వర్లు,శాంతపురావు,పార్టీ మండలాధ్యక్షులు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్లు సందీప్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనం జనం ప్రభంజనం ఆడియో గీతం ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణ 34వ వార్డు కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌పై రూపొందించిన జనం జనం ప్రభంజనం ఆడియో గీతాన్ని,గౌరవ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,బిఆర్ఎస్ ప్రభుత్వం 34వ వార్డు అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులు,చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,మ్యానిఫెస్టో మీద కరపత్రాన్ని పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు కత్రోజిగిరి,వార్డు అధ్యక్షులు పిట్ట రాజం,పట్టణ,వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండి సత్వర సేవలందించాలి

## ఎన్‌పిడిసిఎల్ జగిత్యాల ఎస్ఈ సత్యనారాయణ



మల్యాల, ప్రభాత వార్త:
విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండి వినియోగదారులకు సత్వర సేవలను అందించి సంస్థకు మంచి పేరు తెప్పించాలని ఎన్‌పిడిసిఎల్ జగిత్యాల ఎస్ఈ జి. సత్యనారాయణ కోరారు. సోమవారం ఆయన మల్యాల మండల కేంద్రంలో జరిగిన మల్యాల, గొల్లపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధీలోని మండలాల విద్యుత్ సిబ్బందితో అంతర్గత సమర్థత విద్యుత్ సంస్థ అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ... విద్యుత్ సిబ్బంది వినియోగదారులతో సహకరించి విద్యుత్ సమస్యలను తలెత్తకుండా పరిష్కరించాలని, ముఖ్యంగా 33/11 కేవి లైన్ల నిర్వహణ తరచు చేయడంతో పాటు కరెంటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతేకాకుండా వినియోగదారుల బిల్లుల బకాయిలను సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ చెల్లింపులపై అవగాహన కల్పించి 100 శాతం లక్ష్యం చేరుకోవాలని అన్నారు. ఇందుకోసం విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు సకాలంలో బిల్లు రీడింగ్ స్లిప్పులు అందించాలని, రైతులకు బోర్ మోటర్ కనెక్షన్ కు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను, పోల్స్ ను వెంటనే అందజేసి కాలిపోయిన మీటర్లను కూడా వెంటనే మార్చి సరిచేసి బిల్లును అందజేయాలని, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చి పంటలు ఎండిపోకుండా కాపాడాలని అదే విధంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అవగాహన కల్పించి విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డిఈ రాజిరెడ్డి, ఎస్ఏఓ రాజారెడ్డి, తిరుపతయ్య, గంగారం, రవీందర్, మల్యాల సబ్ డివిజన్ ఏడి బాలలింగం తో పాటు పలువురు ఏఈ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని నేను కాపాడుతా

## హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



సైదాపూర్, ప్రభాత వార్త:
తెలంగాణ ఉద్యమ సమయంలో మీ బిడ్డగా మీ గౌరవాన్ని కాపాడాను అని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని నేను కాపాడుతానని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ సోమవారం సైదాపూర్ మండలంలోని నల్లని రామయ్యపల్లి, గొడిశాల, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి, రాములపల్లి, ఎలబోతారం, రామచంద్రపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... అసమర్ధత ఎమ్మెల్యే పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, ఎమ్మెల్యే నిద్రలో ఉన్నాడని, తనని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. మాటల గారడీతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోతుండటం టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరవేర్చబోయే ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. మహ లక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుందని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేదవాళ్ళకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడానికి రూ. 5లక్షల సాయం, వృద్ధులకు రూ. 4వేల చేయూత పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి భూమయ్య పాల్గొన్నారు.

# కుటుంబ విలువలు చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆ 'ఇద్దరు'

## తండ్రి చేసిన అప్పులు తీర్చి గొప్ప మనసు చాటుకున్న కుమారులు

## సుమారు రూ.కోటి అప్పు చెల్లింపు

## పలువురి ప్రశంసలు అందుకుంటున్న అన్నదమ్ములు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
అవసరానికి అప్పు చేసి..తిరిగి చెల్లించలేని పక్షంలో చేతులెత్తేసే మనుషులున్న ఈ సమాజంలో తమ తండ్రి చేసిన చేసిన అప్పు మొత్తాన్ని అప్పు ఇచ్చిన వారికి చెల్లించి కుటుంబ విలువలు చాటుతూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు ఆ ఇద్దరు కుమారులు. తండ్రి చేసిన అప్పుల వివరాలను సేకరించిన ఇద్దరు ఆ తండ్రి పరువు, మర్యాదలకు ఎలాంటి భంగం కల్గకుండా అప్పులను చెల్లించారు. వివరాళ్లోకి వెళితే..మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన బిల్ల రాజగంగారాం అనే వ్యక్తి అడ్తి వ్యాపారం చేసుకుంటూ జీవితం సాగిస్తున్నాడు. కొన్ని రోజులు బాగానే వ్యాపారం నడిచినప్పటికి గత మూడు సంవత్సరాలుగా వ్యాపారంలో నష్టం వచ్చి ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో అవసరానికి అక్కడ ఇక్కడ తెలిసిన వాళ్ళ దగ్గర వడ్డీకి అప్పులు చేశాడు. అసలు మొత్తం కలిపి సుమారు రూ.కోటి వరకు అప్పులు చేశాడు. మొన్నటి వరకు వడ్డీ కట్టలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గమనించిన ఈ ఇద్దరు కుమారులు తమ తండ్రి అవసరానికి చేసిన అప్పులను నయా పైసాతో సహా చెల్లించాడానికి ముందుకు వచ్చారు.ఎక్కడెక్కడ ఎవరి వద్ద ఎంత తీసుకున్నారో...అసలు మొత్తం కలిపి అప్పులు చెల్లించి కుటుంబ విలువలు చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. చిన్న చిన్న ఉద్యోగాలు...చేసుకునే ఆ ఇద్దరు కుమారులు తమ త ండ్రి పరువు కాపడాటానికి ముందుకు వచ్చి తమ పేరిట ఉన్న ఆస్తిని మొత్తం అమ్మేసి అప్పులు చెల్లించడంతో పాటు వీరు చేసిన పనికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి కట్టలేని పరిస్థితుల్లో ఐపి పెట్టి ఆజ్ఞాతంలోకి వెళ్ళే మనుషుల మధ్య ఇలాంటి కుమారులు ఉండడం ఆదర్శనీయమని పలువురు చర్చించుకుంటున్నారు. కనీసం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని కాలంలో తమ తండ్రి చేసిన అప్పులు తీర్చి తమ గొప్ప మనుసును చాటుకున్నారు.

# బిఆర్ఎస్ హాయంలోనే నియోజకవర్గం అభివృద్ధి....భారీగా చేరికలు

## -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, యువకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారాని బిఆర్ఎస్ హాయంలోనే నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మాజీ పట్టణాధ్యక్షుడు బర్ల అర్జున్ ఆధ్వర్యంలో యువకులు, మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారాని ప్రతి ఒక్కరు కొరుకునేది అభివృద్ధినేనని చేసిన అభివృద్ధే బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తుందని రాబోయేది మళ్ళీ ఖచ్చితంగా బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, లింగంపల్లి సంజీవ్, బర్ల రమేష్, మహ్మద్ సమీర్, నల్ల మహేష్, సుమన్, జెట్టి



మారుతి, బర్ల శివప్రసాద్, బర్ల రాజు, బర్ల రాజేంధర్, బర్ల అక్షయ్, బర్ల ప్రశాంత్, బాద సునీల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

మెట్‌పల్లి మండలంలోని కొనరావుపే గ్రామ కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ పుల్ల కిషన్‌గౌడ్, గాంధారి లక్ష్మినర్సయ్యలు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# శ్రీ సరస్వతీ శిశుమందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 20 ఏండ్ల తర్మాత అపూర్వ కలయిక



రామగిరి-ప్రభాతవార్త
వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు,అవన్నీ ఓ మధురమైన క్షణాలు.మళ్ళీ అవన్నీ గుర్తుచేసుకుంటూ 20 సంవత్సరాల తర్వాత కలుసుకోని ఆనందంగా గడిపారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా,మరికొంత మంది ప్రభుత్వ ఉద్యోగాలు,వ్యాపారాలు,ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.ఉమ్మడి కమాన్‌పూర్ మండలం,సెంటినరికాలని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలోని 2003-04 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని,విద్యార్థులు రామగిరి మండలం సెంటినరికాలని లోని సిఎస్‌సిఓఏ క్లబ్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.అనంతరం వారి జీవితంలో సాధించిన విజయాలు కష్టాల గురించి చర్చించుకున్నారు.ఉన్నది కొద్ది గంటలైనా ఉల్లాసంగా ఉత్సాహంగా,ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందబాష్పాలతో ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.నాడు పాఠశాలలో వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను కూడా గుర్తుకు తెచ్చుకోని సరదాగా గడిపారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శ్యాంసుందర్, నాగరాణి, లీలావతి, కళావతీ, శ్రీనివాస్‌స్వామి.ఆనంద్‌రావు లను మెమోంటో ఇచ్చి శాలువాతో సన్మానించారు.40 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరి ఆటలు,పాటలు,డ్యాన్స్‌లతో సందడి వాతావరణం నెలకొంది.ఎంతో శ్రమపడి ఆత్మీయ కలయికకు కృషి చేసిన సంజీవ్,సాయిలీల ను తోటి విద్యార్తులు,ఉపాధ్యాయులు అబినందించారు.ఈ కార్యక్రమంలో జీవన్ ప్రసాద్,వాణి,అన్నపూర్ణ,బైన సంతోష్,మోత్కూరి వెంకటేష్,జితేందర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువగర్జన ఆత్మీయ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

రుదర్ంగి ప్రభతవార్త :
వేములవాడ పట్టణంలో నిర్వహిస్తున్న యువగర్జన ఆత్మీయ సభకు రుద్రంగి మండలం నుండి జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సోమవారం బైక్ ర్యాలీగా భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికి రైతు బందు, రైతు బీమా, ఫించన్లు వంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యకమ్రంలో నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేష్, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, కొడగంటి శ్యాం, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, కాదాసు లక్మణ్, అంబటి రాములు, ఉప్పులూటి గణేష్, నర్సింగ్, దాసరి గంగారాజం, అల్లూరి లచ్చిరెడ్డి, గెంటె ప్రశాంత్ సింగారపు గంగారెడ్డి, మోహన్‌లతో పాటు తండా నాయకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ..

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో వంగ మొగిళి, టంగుటూరి మైసమ్మ, పింగళి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కోరపల్లి గ్రామానికి చెందిన పల్లె లవ కుమార్ గౌడ్ వారి నాన్న పల్లె బక్కస్వామి గౌడ్ జ్ఞాపకార్థం ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన నూతికాడి విజయ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబానికి వెయ్యి రూపాయల నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో గిరవేన సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో 5నామినేషన్లు దాఖలు..




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు సోమవారం 5గురు నామినేషన్ పత్రాలను హుజురాబాద్ ఎసి క్యాంపులోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజుకు సమర్పించారు. నామినేషన్ వారిలో బలిరాజ పార్టీ నుండి శనిగరపు రమేష్‌బాబు, కమాలాపూర్ మండలానికి చెందిన బండి శ్రీనివాస్ స్వతంత్ర్య అభ్యర్థిగా, గోపాల్‌పూర్ హన్మకొండకు చెందిన బరిగె గట్టయ్య స్వతంత్ర్య అభ్యర్థిగా, హుజురాబాద్ మండలం దమ్మక్కపేట గ్రామానికి చెందిన స్వతంత్ర్య అభ్యర్థి రాపోల్ రాం కుమార్, జమ్మికుంట మండలం కొత్తపల్లికి చెందిన భరద్వాజ్, జమ్మికుంట మండలం తనుగులకు చెందిన ఎంసిపిఐ (యు)కు చెందిన జక్కె వీరస్వామి గౌడ్‌లు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

## 40 ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ కలను సాకారం చేస్తాం..

### మాజీ మార్కెట్ తుమ్మేటి సమ్మిరెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
40 ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ కలను సాకారం చేసి హుజురాబాద్ గడ్డ పైన కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని మాజీ మార్కెట్ తుమ్మేటి సమ్మిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను ప్రజలకు వివరించి ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రణవ్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. రాక్షస పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పూదరి రేణుక



శివ కుమార్ గౌడ్, సుంకరి రమేష్, మొలుగూరి సదానందం, పింగిళి రాకేష్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిజెపి అభ్యర్ధి శోభ ప్రచారం

**మల్యాల, ప్రభాత వార్త:**
చొప్పదండి నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ సోమవారం మల్యాల మండల కేంద్రంతో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. పలు కుల సంఘాల నాయకులను కలిసి బిజెపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా తనకు మద్ధతు ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, నాయకులు ప్రసాద్, జనగాం రాములు, బొబ్బిలి వెంకటస్వామి, లత, రమ, గుండేటి గంగారం, లావణ్య, నూలుగొండ సురేష్, చక్రం గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రూ. 90,100 సీజ్

**సైదాపూర్, ప్రభాత వార్త:**
సైదాపూర్ – హుజురాబాద్ ప్రధాన రహదారిలోని ఎలబోతారం గ్రామంలో రూరల్ సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. కాగా ఎలబోతారం గ్రామంలో వాహన తనిఖీలు చేస్తుండగా హుస్నాబాద్ కు చెందిన గడిపే అన్వేష్ అనే వ్యక్తి టాటా ఏసి ట్రాలీ వాహనంలో హుజురాబాద్ నుంచి హుస్నాబాద్ వెళ్తుండగా వారి వద్ద 90,100 రూపాయలు సరైన పత్రాలు చూపనందున సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం నగదును సీజ్ చేశామని అన్నారు. తనిఖీలలో భాగంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.... నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారికి జరిమానాలు తప్పవని ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ బాబు వాహనంను సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐ ఆరోగ్యం లు క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన తనిఖీల్లో హెచ్‌సి మధు, పిసి వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కుల సంఘాల నాయకులు




**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని వివిధ కుల సంఘాల నాయకులు సోమవారం పెద్దపల్లి క్యాంప కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు మేడిచెలిమల చంద్రయ్య, సభ్యులు సాతల శ్రీను, సాతల విష్ణు, అలాగే ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పెండం రాములు, డైరెక్టర్ మంద కృష్ణమూర్తి, ఆర్ఎంపిలు గొడుగు అయిలయ్య, బుడిగే కొమురయ్యలు దాసరి మనోహర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్ధి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీష్ గౌడ్, సంఘం నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త మొగిళి పాల్గొన్నారు.

## జువ్వాడి ఎమ్మెల్యేగా గెలవాలని కాంగ్రెస్ నాయకుల పూజలు

**మల్లాపూర్ – ప్రభాతవార్త :** కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుంటూ మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామంలోని పురాతన శివాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఆరు గ్యారెంట్ కార్డులను పూజ చేయించి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ బిఆర్ఎస్ హాయంలో ఎక్కడ కూడా అభివృద్ధి అనేది లేదని గతంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు , అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలతో, అభివృద్ధి పనులతో సంతోషంగా ఉన్నారాని మళ్ళీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కోరుకుంటున్నట్లు తెలిపారు. కాగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను, సంక్షేమ పథకాలను వివరించి అవగాహన కల్పిస్తూ జువ్వాడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన మండలాధ్యక్షుడు పోతు శేఖర్, గ్రామ శాఖాధ్యక్షుడు నానం రాకేష్, నాయకులు నునావత్ రాజేంధర్, మిట్టపల్లి జలపతిరెడ్డి, అచ్చుశ్రీను, బాబోజి సత్యనారాయణ, ఆశోక్, రంజిత్, రాజనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**
బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కి కృషి చేయడం జరుగుతుందని బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని 26 వార్డులో బ్లాక్ అధ్యక్షుడు దేవరాజు గడప గడప కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగలు రాలేవని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలను అరు గ్యాంరెంటి పథకాలు అములు చేయడం జరుగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి బాల్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, గోనె ఎల్లప్ప, బాల రాజు, లక్ష్మీనారయణ, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఇప్పించే భాద్యత నేను తీసుకుంటా

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**
సిరిసిల్ల పట్టణంలో 40 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇండ్లల స్థలాలకు రిజిస్ట్రేషన్ ఇప్పించే భాద్యత నేను తీసుకుంటా అని బిజెపి అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి అన్నారు. సిరిసిల్ల పట్టణంలో 3వ రోజు బీవైనగర్,గణేష్ నగర్ ,తారకనగర్, సుందరయ్యనగర్‌లలో ప్రజా అశీర్వాద పాదయాత్రలో రుద్రమ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్లు నిర్మాణం, వీధిలైట్లు, రేషన్ బియ్యం, హరితహారం మరుగుదోడ్లు, నిర్మాణం వీటికి కేంద్ర ప్రభుత్వం నిధులు అని ఆన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరిగిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల వల్లే జరుగుతుందని అన్నారు. 40 సంవత్సరాల కింద ఇచ్చిన ఇళ్ల స్దలలకు కనీసం రిజిస్టేషన్ ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ తెరాస ప్రభుత్వం రాగానే ధరణి వెబ్ సైట్ పెట్టిన రైతులకు మేలు జరగలేదని అన్నారు.భూములు కోల్పయిన అసైండ్ భూములు ,పేదలకు ఇచ్చిన భూములను పేదలకు పంచినరో భూములకు కూడా లాక్కునెందుకు ధరణి వెబ్ సైట్ పెట్టడం జరిగిందని అన్నారు. ఒక్క సారి బీజెపి అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యే గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ అడెపు రవీందర్, బోల్గం నాగరాజు, శ్రీనివాస్, కైలాస్, శ్రీనివాస్, నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఔర్ ఏక్‌బార్ కేసీఆర్ సర్కార్ నినాదంతో బిఆర్ఎస్ లో చేరికలు

**మల్యాల, ప్రభాత వార్త:** ఔర్ ఏక్‌బార్ కేసీఆర్ సర్కార్ నినాదంతో మాల్యాల మండలంకు చెందిన పలువురు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ అధికారంలోకి రావాలని అంతేకాకుండా చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవి శంకర్ రెండవ సారి ఎన్నిక కావడానికి కోసం తాము అహర్నిశలు పాటుపడతామని మండలంలోని బలవంతపూర్, లంబాడిపల్లి గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే రవి శంకర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల సంరక్షణకు ప్రథమ ప్రాధాన్యం

- ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- బిజెపి,బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన 150 మంది మహిళలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళల సంరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు.జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 10 వార్డు లింగంపేటలో సోమవారం 150 మంది మహిళలు బిఆర్ఎస్,బిజెపికి చెందిన మహిళలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుర్క రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన మహిళలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటా అమలు చేస్తామని అన్నారు.మహిళల సంరక్షణ కోసం చర్యలు చేపడుతామని అన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా పెళ్లి అయిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెలా రూ.2500 అందజేస్తామని,కళ్యాణలక్ష్మి 1 లక్ష నగదుతో పాటు పెళ్లి కూతురుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు.సిలిండర్ 500 లకే అందిస్తామన్నారు.బెల్ట్ షాపులను మూసివేస్తామని అన్నారు.తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామన్నారు.రేషన్‌కార్డులు నిరంతరం ఇస్తామని,ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షలు ఇంటి నిర్మాణం అందిస్తామని,కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇంటింటా ప్రచారం చేయాలని కార్యకర్తలు,నాయకులకు జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.మహిళలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపాలని,రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.. కాంగ్రెస్ అభ్యర్థి ఓడితల ప్రణవ్

- కొత్తపల్లిలో 500మంది కాంగ్రెస్‌లో చేరిక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేది. ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని, ఈ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను హుజురాబాద్ నియోజకవర్గ తల్లిదండ్రులు, అన్నలు, అక్కలు ఒక్కసారి ఆశీర్వదించండి... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అంటూ గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబు భరోసా కల్పిస్తున్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో సీనియర్ కాంగ్రెస్ నేత అరుకాల వీరేశలింగం, కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల సదస్సుకు ప్రణవ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి యువకులు, మహిళలు పెద్ద మొత్తంలో తరలివచ్చి 500మందికి పైగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో ముమ్మరంగా ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ రేపు జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశీస్సులతో గెలవబోతున్నదని, తెలంగాణ రాష్ట్రమంతటా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని, అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రణవ్‌బాబు జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను వంద రోజుల్లోపు హుజురాబాద్ నియోజకవర్గంలో అమలు చేసి, అర్హులైన పేదలందరిని ఆదుకుంటామన్నారు.

**ఇల్లాలే ఇంటికి దీపం..** ఇల్లాలే ఇంటికి దీపమని, అలాంటి మహిళ మనులను బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు మహిళ సంక్షేమాన్ని విస్మరించాయని, కాంగ్రెస్ పార్టీ హాయాంలో 350 రూపాయలకు దొరికిన గ్యాస్ సిలండర్ ఇప్పుడు కేం ద్ర సర్కార్, ఇటు రాష్ట్ర సర్కార్ ఇద్దరు కలిసి దోబుచులాడుతూ వెయ్యిరూపాయలకు పైగా సిలండర్ ధరలు పెంచి మహిళలకు ద్రోహం చేసారని ప్రణవ్‌బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్టిల పేరున పసిపిల్లలు తాగే పాల ప్యాకెట్ నుండి మొదలుకుని, ఉప్పు, పప్పులపైన సైతం టాక్స్‌ల మీద టాక్స్‌లు వేసి, నిత్యవసర సరుకుల మీద ధరల పెరుగుదల హద్దు అదుపులేకుండా పోయాయని, పేదల బతుకులు నిత్య భారంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ సిలండర్ మొదలుకుని నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రిస్తామని ప్రణవ్‌బాబు హామీ ఇచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం లైబ్రరీ, స్టడీ సెంటర్‌లు ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సంసిద్ధత చేస్తామన్నారు.

**బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకే తాన్ గుడ్డలు..** అటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక తాన్ గుడ్డలని, గత 9ఏళ్లుగా రెండు ప్రభుత్వాలు ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతూ ప్రజలను దోచుకుంటున్నారని ప్రణవ్‌బాబు అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికి నివేశ స్థలాలు, ఇండ్లు, పెన్షన్లు ఇచ్చి తీరుతామన్నారు. బిజెపి, బిఆర్ఎస్ మాయమాటలను ఇక నమ్మకండి.. మారో మారు మోసపోకండి ఒక్కసారి కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అంటూ ప్రణవ్‌బాబు చేతులెత్తి అభివాదం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, ఇమ్రాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఎంగిలి రామారావు, సజ్జు, సుంక రమేస్, కొల్లూరి కిరణ్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో కవాత్..ఆడిషనల్ డిసిపి

**వీణవంక, ప్రభాత వార్త:** ఈనెల 30న జరగబోయే శాసన సభ ఎన్నికలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ ఆడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ, ఏసిపి జీవన్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ రమేష్, సిఐ రమేష్, వీణవంక ఎస్ఐ ఆసిఫ్‌ల ఆధ్వర్యంలో వందమంది బిఎస్ఎఫ్, తదితర పోలీస్ బలగాలతో వీణవంక మండల కేంద్రంలో కవాత్ నిర్వహించారు. అనంతరం బస్‌స్టాండ్ ప్రాంతంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎన్నికల ప్రవర్తనా నియామవళి లోబడి ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఓటర్లను ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడమే కాకుండా ప్రలోభాలకు గురి చేసి ఆటంకపరచడంతో పాటు కుల, మత, వర్గ భేదాలు సృష్టించిన పోలీసులకు 100 డయల్, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ రమేష్, పోలీసులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

- ఎన్నికల పరిశీలకులు షీల్ ఆశిష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికల కమీషన్ ఆధీనంలో ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు షీల్ ఆశిష్ అన్నారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో విఎస్‌టి,వివిటి,ఎస్ఎస్‌టి అకౌంటింగ్ టీమ్‌లకు జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్‌తో కలిసి సమావేశం శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకౌటింగ్ టీమ్‌లు అభ్యర్థికి సంబంధించిన ఖర్చుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు.ప్రవర్తనలో మార్పు రాకుండా ఎన్నికల నిబంధనల మేరకు ఉద్యోగులు విధులు నిర్వహించాలని అన్నారు.ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు.అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన షాఆడో రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తప్పనిసరిగా గుర్తింపు కార్డులను ధరించాలని అన్నారు.ప్రతి అంశం (ఐటమ్)కు సంబంధించిన ధరలను నిర్ణయించి టీమ్‌లకు అందించామని,ఆ ధరలకు అనుగుణంగా ఖర్చులు నమోదు చేయాలని తెలిపారు.

అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న,ఆయా టీమ్‌లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. వివిధ విభాగాల నోడల్ అధికారులు,వివిధ టీమ్‌లు ఉద్యోగులు పాల్గొన్నారు.



## శాంతియుత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త:** శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల, ఫజుల్ నగర్, నుకలమర్రి, ఎదురుగట్ల, మర్రిపల్లి, లింగంపల్లి గ్రామాల్లోని నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పరిధిలోని పలు నార్మల్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్‌లను సందర్శించి, అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మౌళిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉంటూ, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టి సారించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాల చేత ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి, ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ధైర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని, ప్రయాణ సమయాల్లో 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లే వారు వాటికి సంబంధించిన సరైన పత్రాలు దగ్గర పెట్టుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కృష్ణ కుమార్, ఎస్ఐ మారుతి సిబ్బంది ఉన్నారు.

## ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా ఓటును వినియోగించుకోవాలి

- ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన వారందరి బాధ్యత
- మహిళలు వారి హక్కులను స్వతంత్ర్యంగా వినియోగించుకోవాలి
- మెరుగైన సమాజం కోసం అవసరమైన ప్రభుత్వాన్ని ఓటు ద్వారానే ఎంచుకోగలం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రభాతవార్త** భారత రాజ్యాంగంచే కల్పించబడిన ఓటు హక్కును డబ్బు, బహుమతి మొదలగు ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా వాడుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. భారతరాజ్యంగా ద్వారా పౌరులకు కల్పించబడిన ఓటు హక్కును తాత్కాలికమైన ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా, రేపటి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందుకు అనువైన వారిని ఓటు ద్వారా ఓంచుకోవాలని అన్నారు. వాహనాన్ని నడపాలంటే అందుకు డ్రైవింగ్ లైసెన్స్ ఎంత ముఖ్యమో ప్రభుత్వాలను ఏర్పరచాలంటే ఓటు కూడా అంతే ముఖ్యమని, అందుకు 18 సంవత్సరాలు పూర్తయిన వారందరూ ఓటు హక్కు విధిగా పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు కల్పించిన హక్కుకను స్వతంత్ర్యంగా వాడుకునే అవకాశాలు కల్పించాలని, పరుషులతో సమానంగా హక్కులను సాధించి ప్రజాప్రతినిధిగా, బాధ్యతాయుతమైన అధికారిగా ఎదిగిన మహిళ తాను నిర్వహించాల్సిన బాధ్యతలను వారి తరపున ఆమే భర్తే, ఇతరుల ప్రమేయం లేకుండా జరగాలని, ఆ దిశగా ధైర్యం విధులను నిర్వర్తించేలా మనల్ని మనం దృఢంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కొరకు అవసరమైన ప్రభుత్వాన్ని ఓటు ద్వారానే ఎంచుకోగలమని, అటువంటి ఓటు హక్కును స్వతంత్ర్యంగా వాడుకోవడం మాత్రమే కాకుండా, మన కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు కూడా సద్వినియోగం చేసుకునేలా చేసి వంద శాతం ఓటింగ్ సాధించాలన్నారు. ఓటును వినియోగించుకోలేనప్పుడు, ప్రశ్నించే, ఎదురించే అధికారాన్ని కూడా కోల్పోతామనే భావన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చివరగా కలెక్టర్‌ను శాలువాతో అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, పిడి మెప్మా బి.రవీందర్, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

- ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ ప్రభాతవార్త:** దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం నగరంలోని గాంధీ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ దివ్యాంగుల, వయోవృద్ధుల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులతో మాట్లాడుతూ.. 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా 12 డి ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్‌ఓలు సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ దివ్యాంగుల, వయోవృద్ధుల వసతి గృహంలో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని వయోవృద్ధుల ఆశ్రమాల్లో ఉంటున్న వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, డిఎస్‌టిడిఓ రాజేశ్వరి, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, వార్డెన్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# సేస్టోబాల్ టోర్నమెంట్‌కి అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థి ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ హాజరై, మాట్లాడుతూ.. క్రీడల ద్వారా చాలా లాభాలు చేకూరుతాయని, ప్రత్యేకంగా మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తుందని, తద్వారా రోజు వారి కార్యకలాపాలను ఎటువంటి ఆటకం లేకుండా మెరుగైన శ్రద్ధతో పనులు చేపట్టవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో తెలంగాణ రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన ఏ.స్నేహిత్ చంద్రారెడ్డి, 9వ తరగతి ఇతర క్రీడాకారులకు ధీటుగా అద్భుత ప్రదర్శన కనబర్చి త్వరలో పంజాబ్‌లో నిర్వహించబోయే జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికవడం చాలా అభినందనీయమని తెలుపుతూ, పుష్పగుచ్ఛాన్ని, అర్హత పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పలు క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెట్‌పల్లి డిఎస్పి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** రాబోయే తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం, వర్షకొండ, ఎర్దండి, యామాపూర్ గ్రామాలలోని క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ మేరకు డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధితాదికారులకు సూచించారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది, ఉన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల నిర్వహణపై జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పెండింగ్ ఓటర్ నమోదు ఫారంలు త్వరితగతిన పరిష్కరించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ అంశాలపై రిటర్నింగ్, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పలు విషయాలపై చర్చించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు జె.అరుణశ్రీ, మధు మోహన్, హనుమ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఎన్నికల పర్యవేక్షణ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో కట్టుదిట్టంగా ఎన్నికల పర్యవేక్షణ విధులు నిర్వహించాలని, వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకొని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేష ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అపోహాల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కుల, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు, విద్వేషాలను, రెచ్చగొట్టే ప్రసంగాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అపోహాలను, వదంతులు ఎవరైనా వ్యాప్తి చేస్తే వెంటనే సదరు పోస్టులను డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేరాజ్ మహమూద్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈడిఎం కవిత, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నరహరి, జమున, ప్రచార, సహాయకులు జగన్, సంబంధిత అధికారులున్నారు.

# టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సర్వేంద్రియానం నయనం ప్రధానం. కంటి చూపు లేకుంటే జీవితమే చీకటిగా మారుతుందని కరీంనగర్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సూర రాము అన్నారు. సోమవారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వారు సంయుక్తంగా కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి చూపు సమస్యలు ఉన్న టాటా కంపెనీ ఏజెంట్లు, లీడర్లకు, భీమా దారులు, స్థానిక ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు రాము తెలిపారు. మొబైల్ ఫోన్ అధికంగా వాడేవారికి, కంప్యూటర్‌పై ఉద్యోగం చేసే వారికి, మధుమేహం ఉన్నవారు. యువతకు చూపు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంటి చూపు సామర్థ్యాన్ని తెలియజేస్తూ సమస్యలు అధికంగా ఉన్నవారికి, కుటుంబంలోని నలుగురికి శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ కరీంనగర్ నందు ఉచిత కన్సల్టేషన్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ వారు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అసిస్టెర్ మేనేజర్లు వీరస్వామి, సుమలత, ఆదర్శ్, ట్రైనర్ వర్మ, అకౌంటెంట్ మహేందర్, లీడర్లు, ఏజెంట్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా, వెబ్‌సైట్‌లలో ఎన్నికల ప్రచారానికి అనుమతి తీసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సోషల్ మీడియా, వెబ్‌సైట్‌లలో ఎన్నికల ప్రచారానికి అనుమతి తీసుకోవాలని సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్, వాట్సప్, యూట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని, సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి వి.రవీందర్ రెడ్డి సూచించారు. లేకుంటే ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై సోషల్ మీడియా వచ్చే వాటిని పరిశీలించి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మొదటి పేజి తురువాయి..

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్ధతు ధరపై కొనుగోలు చేయాలని, రైతులందరికీ మద్ధతు ధర అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గన్ని బ్యాగులు, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌళిక వసతులుకేంద్రాల్లో కల్పించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, సివిల్ సప్లై, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# ఈటల రాజేందర్ మీ బిడ్డను ఆశ్వీరించండి.. గెలిపించండి





కమలాపూర్, ప్రభాత వార్త:

ఈటల రాజేందర్‌ను యుద్ధ ప్రాతిపదికన గెలిపించుకుందాం అని ఈటల రాజేందర్ సతీమణి జమున ప్రజలను కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రచారంలో తనకు మద్దతుగా ఈటల రాజేందర్ సతీమణి జమున సోమవారం కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి, గోపాల్‌పూర్, శనిగరం, మాదన్నపేట, గునిపర్తి, అంబాల గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వం మొత్తం ఒకవైపు, మన హుజురాబాద్ ప్రజలు అందరం ఒకవైపు అని, అప్పుడు ఎంతమంది మంత్రులను, ఎమ్మెల్యేలను దించిండు, మొత్తం రాష్ట్రం అంతా తీసుకొచ్చి ఇక్కడ దింపిండు అని, వాళ్లతోనే ఏం పని అవుతలేదు, ఇక్కడ ప్రజలు మాత్రం ఎంత చెప్పినా వినడం లేదని వారు కేసీఆర్‌కు చెప్పడంతో మాట వినకుంటే డబ్బులు పంపిస్తాను, మందు మొత్తం ట్యాంకర్లతోని పంపిస్తాన్నాడు. డబ్బు సంచులు తీసుకొచ్చిండు, డిసిఎంలలో మందు ట్యాంకర్లు తీసుకువచ్చిన హుజురాబాద్ కేసీఆర్ ముందు అవసరం లేదని, నీ 600 కోట్లు అవసరం లేదని, మాకు పదివేల రూపాయలు అవసరం లేదని, మాకు ఉద్యమంలో ధర్మం కోసం న్యాయం కోసం నిలబడి మా లాంటి బిడ్డల పక్షాన నిలబడి మాట్లాడినటువంటి ఈటల రాజేందర్ కావాలని మీరు ఆ రోజు ఓట్లు వేసి ఏడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం పైసలకు లొంగరు, హుజురాబాద్ ప్రజలు ప్రేమకు మాత్రమే లొంగేటువంటి నా ప్రజలు హుజురాబాద్ ప్రజలను చెప్పి ఆరోజు అన్నారు. ఆ ప్రేమకు మీరు ఓటు వేసి గెలిపించారని, ఆరోజు హుజురాబాద్ ప్రజల తీర్పు కోసం ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలలో బెట్టింగులు పెట్టుకున్నారని అన్నారు. పక్క రాష్ట్రాల వారు కూడా హుజురాబాద్ ప్రజల తీర్పు చూసి శభాష్ అని, హుజురాబాద్ ప్రజలు ధర్మాన్ని కాపాడారని అన్నారు. హుజురాబాద్ ప్రజలను గ్రేట్ అని మెచ్చుకున్నారని అన్నారు. అలాగే రేపు నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఈటల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం రాగానే కటింగ్ లేకుండానే ధాన్యాన్ని కొనుగోలు చేయడం, ఇల్లు లేని వారికి 5 లక్షలు ఇచ్చి నిర్మించుకునే సాయం బిజెపి చేస్తుందన్నారు. తెలంగాణలో ఈటల రాజేందర్ మాత్రం గెలవద్దని అంటున్నారట అని, అప్పుడు 600 కోట్లు పెట్టాడు, ఇప్పుడు 1200 కోట్లు పెట్టడానికి రెడీ అవుతున్నాడని, ఆ 1200 కోట్లు కూడా మనవే ఎందుకంటే హైదరాబాద్ చుట్టూ ఉన్న భూమి అమ్ముకుని ఆ పైసలు పార్టీ ఫండ్ కింద మన దగ్గర ఖర్చు పెట్టాలని చూస్తున్నదని అన్నారు. 2021లో దళిత బంధు పేరిట 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన దళితులు మాత్రం ఈటల రాజేందర్ రాజీనామా చేస్తేనే ఆ 10 లక్షలు వచ్చాయని అని అన్నారు. కేసీఆర్ 10 సార్లు 10 లక్షలు ఇచ్చిన ఈటల రాజేందర్ కి ఓటు వేసి గెలిపించుకుందామని చెప్పి అధిక మెజార్టీతో గెలిపించారు. అదే విధంగా రేపటి ఎలక్షన్ లో కూడా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కుడి ఎడమైతే.. పొరపాటు లేదోయ్..

## బాస్ ఈస్ బ్యాంక్.. సర్వత్ర చర్చ.. జంప్ జలానీలకు బ్రేకులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ పార్టీలలో రంగులు మారిపోతున్నాయి. 24గంటల సమయంలో ఎవరు ఏ పార్టీలో చేరుతారో.. తెలియని గందరగోళ పరిస్థితులు హుజురాబాద్ నియోజకవర్గంలో నెలకొన్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు.. కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్.. అన్న చందంగా 5ఏళ్లుగా జమ్మికుంట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా కొనసాగుతున్న దొడ్డె మమత ఆమె మనస్సు ఎక్కడ నొచ్చుకుందో తెలియదు కానీ, కారు గుర్తుపై గెలిచి నిన్నటి వరకు పార్టీలోనే కొనసాగిన మమత ఒక్కసారిగా ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ జెండా కప్పుకుంది. దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి ఎక్కడో కుండకు చిల్లు పడ్డట్లుగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో ఎంపిపి పార్టీ మారడంతో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలినట్లు అయింది. ఏం జరిగిందే ఏమో ఆదివారం రాత్రి అయితే గడిచిపోయింది. సోమవారం ఉదయం 6గంటల కల్ల జమ్మికుంట మండల పరిషత్‌కు బాస్‌గా కొనసాగుతున్న మమత ఒక్కసారిగా తిరిగి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు సమక్షంలో తిరిగి గులాబీ జెండా కప్పుకుంది.. దీంతో బాస్ ఈస్ బ్యాక్ అంటూ సోమవారం సర్వత్ర చర్చలు జోరందుకున్నాయి. మమత బిఆర్ఎస్ పార్టీ ఎంపిపిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి దారితీసిన పరిస్థితులు ఎంటి..? కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమెకు ఇచ్చిన భరోసా ఏంటి..? అనేక అంతుచిక్కని ఆలోచనలు ప్రజలు చేయసాగారు. మళ్లీ తిరిగి మమత బిఆర్ఎస్ పార్టీలో చేరడం 24గంటల వ్యవధిలోనే రంగులు మారిపోవడంతో రాజకీయాలలో ఏదైన సాధ్యమే అన్న అంశానికి బలం చూకూర్చినట్లు అయింది. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయిన మమత తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి రావడంతో 15రోజులుగా కాంగ్రెస్, బిజెపి పార్టీలోకి పోదామనుకున్న పలువురు అధికారంలో ఉన్న నేతలు ఒక్కసారిగా కంగు తిన్నారు. ఉన్న పార్టీలోనే ఉండిపోవాలా.. ? పొరుగు పార్టీలోకి అడుగుపెట్టి ఏమన్న బలపడాలా..? ఆలోచనలో కొట్టుమిట్టాడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మాత్రం రేపు 30వ తేదిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో గెలవబోతున్నదని, కేసీఆర్ మూడోసారి హైట్రిక్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నాడని, ఆ తర్వాత జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో.. ఎవరికి వారే ఆత్మవలోకనం చేసుకోవాలంటూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా సంకేతాలు ఇవ్వడంతో జంప్ జలానీలకు ఒక్కసారిగా స్పీడ్ బ్రేకర్లు పడిపోయాయి.



# దండం పెట్టి అడుగుతున్న... ఒక్క అవకాశం ఇవ్వండి..

## అభివృద్ధి అంటే ఎమిటో చేసి చూపిస్తా.. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఓటు ఉన్న తల్లిదండ్రులను కోటి దండాలు పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి.. 20ఏళ్లలో జరగని అభివృద్ధి 5సంవత్సరాలలో చేసి చూపిస్తా.. పేదోళ్ల కళ్లలో ఆనందం చూడడమే నా ఆశయం అంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో సోమవారం సుడిగాలిలా పర్యటించారు. కన్నూరు, సిరిసేడు గ్రామాలలో ఆశేశంగా తరలవచ్చిన ప్రజలను ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఆ గొప్ప నాయకుడు కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావు అని కౌశిక్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు ఋణమాఫీ, రైతుల వ్యవసాయానికి 24గంటల కరెంట్ అందించి రైతుబిడ్డగా మీ అందరి మన్ననలను పొందుతున్నారని ఆయన అన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి మీ బిడ్డగా నన్ను గెలిపిస్తే.. 5సంవత్సరాల లోపు హుజురాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పితే మారోసారి ఓటు కోసం మీ ముందుకు రానని కౌశిక్‌రెడ్డి ప్రతిజ్ఞ చేసారు. గత 15సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సేవ చేస్తున్నానని, గడిచిన సంవత్సర కాలంలో 300కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు 2000 ఇస్తున్న పెన్షన్‌ను 5000 చేస్తామని, వికలాంగుల పెన్షను 4000 నుండి 6000కు పెంచనున్నారని, సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 3000 రూపాయలు, 400 రూపాయలకే గ్యాస్ సిలండర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 15లక్షలకు పెంచనున్నట్లు కేసీఆర్ భీమా పథకంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలో దురదృష్టవశాత్తు కుటుంబంలో ఎవరైన మరణిస్తే రైతు భీమా తరహాలో 5లక్షల రూపాయలు కేసీఆర్ అందించడానికి మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలిని మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా 15సంవత్సరాలుగా ఒట్ల కోసం కొంగు చాచి అడుగుతున్నానని, మీ బిడ్డ పాడి కౌశిక్‌రెడ్డికి మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని శాలిని ప్రజలకు గ్రామాలలో చేతులెత్తి నమస్కారించింది. కన్నూర్ గ్రామంలో గౌడ్ సామాజిక వర్గానికి చెందిన వందలాది కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని తీర్మాణం చేసారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో 100మందికి పైగా కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా గులాబి కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, జెడ్పిటిసి కళ్యాణి, లక్ష్మణ్ రావు, సర్పంచ్ లక్ష్మణ్ రావు, కుమారస్వామి, సాంబయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి రావులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# ఉపాధి హామీ పథకం రికార్డులు తనిఖీ..



కమలాపూర్, ప్రభాత వార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ నివేదిక కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగింది. తేది 01.04.2022 నుండి 31.03.2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను సామాజిక తనిఖీ బృందం వారు అన్ని గ్రామపంచాయతీలలో ఆడిట్ చేయడం జరిగింది. ఈజీఎస్ ఎక్స్పెండిచర్, వేజ్ మెటీరియల్, రికార్డులు సరిగా నిర్వహణ లేని పంచాయతీ కార్యదర్శులకు పెనాల్టీల రూపంలో కేవలం 1000 మాత్రమే విధించడం జరిగింది. ఉపాధి హామీ నర్సరీల నిర్వహణ, వాటి రికార్డ్ వారం రోజుల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో కనీసం 50 మందికి తగ్గకుండా ఉపాధి పనులు జరగాలని ఆదేశించారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి డిఆర్డివో శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాస్ రావు, ఎంపిడివో బాబు, ఎంపివో విమల, డివిఒ నర్సింహా రెడ్డి, అంబుడ్స్ మెన్ నాగరాజు, క్యూసి పాక శ్రీనివాస్, సామాజిక తనిఖీ ఎస్టేయం వేణు, ఎస్ఆర్‌పి సురేందర్, అన్ని గ్రామాల సామాజిక తనిఖీ డిఆర్పిలు, కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి..

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్



జమ్మికుంట, ప్రభాత వార్త:

మోత్కులగూడెం ప్రజలు పోచమ్మ తల్లి దీవెనలతో సుబిక్షంగా ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ సోమవారం పోచమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. పోచమ్మ తల్లి బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పోచమ్మ బోనాలతో ప్రణవ్ కి ఘనంగా స్వాగతం పలికారు.

**నాగారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణవ్....**

జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి ముందు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రణవ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పుల్లూరి సదానందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సింగరేణిపై సిఎం కెసిఆర్‌కు అవగాహన

**ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి**
**బి.జనక్ ప్రసాద్ వెల్లడి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న సింగరేణి కాలరీస్ సంస్థ నష్టాల బారీన పడిందని రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ వ్యాఖ్యానించడాన్ని ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న సింగరేణి కాలరీస్ సంస్థ పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అవగాహన లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్య మంత్రి కెసిఆర్ ఆదివారం నాడు ఖమ్మంపల్లి జిల్లా కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సబలో సింగరేణి సంస్థ దివాళ తీసిందని, అప్పుల పాలైందని అన డాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సింగరేణి సంస్థ తెలంగాణ ఏర్పాటు కాక ముందు 3500 కోట్లు మిగులు బడ్జెట్ బాండ్ల రూపంలోఉందని జనక్ ప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కెసిఆర్ ముఖ్యమంత్రి హాయంలో మిగులు బడ్జెట్‌పై ఇతర సంస్థల నుంచి అప్పులు తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. ఆ బాండ్‌లపై తెచ్చిన అప్పులు అలాగే ఉన్నాయని, అలాగే సింగరేణి సంస్థకు జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సింగరేణి సంస్థకు 30వేల కోట్ల రూపాయల వరకు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. గడిచిన ఆరు సంవత్సరాల నుంచి ట్రాన్స్‌కో, జెన్‌కోల నుంచి బకాయిలు వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బహుజన ఆశీర్వాద సభ దద్ధరిల్లడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు వణుకు

**- బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో 71వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్‌పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బిఎస్‌పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, ఒకసారి బిఎస్‌పికి అవకాశం ఇస్తే ఎన్నో మార్పులు చేసి చూపిస్తామని అన్నారు. నిన్న జరిగిన బహుజన ఆశీర్వాద సభను చూసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు వణుకు పుట్టిందని అన్నారు. పెద్దపల్లి మొత్తం జన సముద్రంతో నిడి నీలిమయం చేసిన బహుజన నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఎస్‌పిలో చేరిన సిరవేన స్వప్న ముదిరాజ్

**- కండువా కప్పి ఆహ్వానించిన బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో నేడు సిర్పూర్‌లో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సిరవేన స్వప్న ముదిరాజ్, కొండముది వెంకటేష్‌తోపాటు పలువురు నాయకులు బిఎస్‌పిలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పెద్దపల్లి నఅసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూర్ అనిల్, పల్లె ప్రశాంత్ తదితరులున్నారు. బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష స్వగృహంలో నేడు ఓదెల గ్రామానికి చెందిన ఓదెల మండల ఉపాధ్యక్షులు బోయ సదాననందం ఆధ్వర్యంలో రాచర్ల రాజేశం ప్రస్తుత బిఆర్ఎస్ వార్డు మెంబర్, మాజీ వార్డు మెంబర్ బుద్ధి మహేష్, విశ్వబ్రాహ్మణ మాజీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ బిఎస్‌పిలో చేరగా, వారికి బిఎస్‌పి అభ్యర్థి దాసరి ఉష పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఖైరతాబాద్ శాసన సభ ఎన్నికల ప్రచార ఇన్‌ఛార్జిగా కోలేటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ శాసన సభ నియోజక వర్గం ఎన్నికల బిఆర్ఎస్ ప్రచార ఇన్‌ఛార్జి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కోలేటి దామోదర్ నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ శాసన సభ నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలుపునకు నతన సాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా కోలేటి దామోదర్ అన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా బెంద్రం రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా బెంద్రం రాజిరెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆయనను నియమిస్తూ ఉత్తర్వులను సోమవారం అందజేశారు. తనను నియమించి నందుకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు బెంద్రం రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి హరీష్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి హరీస్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమిని గౌడ్ సోమవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించినందుకు నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, మేకల పోశం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి వార్త

# మైనార్టీలు బిఆర్ఎస్ మాయ మాటలు నమ్మవద్దు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ముస్లిం, మైనారిటీలు బిఆర్ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఈ సారి ఆ పార్టీకి ఓట్లు వేయొద్దని కాంగ్రెస్ అనుబంధ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ కోరారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీ 12శాతం రిజర్వేషన్లు ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. పెద్దపల్లిలో ఉర్దూ మీడియం డిగ్రీ కళాశాల కోసం స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కారం కాలేదని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఉర్దూ మీడియం పాఠశాలకు పక్కా భవనాలు నిర్మించలేదని, కేవలం ముస్లింలను మభ్య పెట్టేందుకు హామీలను ఇస్తున్నారని విమర్శించారు. నియోజక వర్గంలో ఎంత మందికి ముస్లిం బంధు ఇచ్చారో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలను మరోసారి మోసం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ వస్తున్నారని, ఆయన సమావేశాన్ని ముస్లింలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మసూద్, నదీం, ఆరిఫ్, సాజిద్, ఫసీ, అబ్బు, జహీర్, చోటు, వకీలు, ఇమ్రోజ్, సయిఫ్ తదితరులున్నారు.

# దాసరి గెలుపునకు కృషి చేస్తాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ నాయకుడు కొంకటి లింగమూర్తి కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించి, దాసరి గెలుపునకు పని చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. తామంతా స్వచ్ఛందంగా బిఆర్ఎస్ విజయంలో పాల్పంచుకుంటామని హామీ ఇచ్చారు.

# మహిళా మండల ఉపాధ్యక్షురాలిగా అచ్చె జ్యోతి

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ మహిళా మండల ఉపాధ్యక్షురాలిగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అచ్చె జ్యోతిని నియమిస్తూ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఏఐసిసి కార్యదర్శి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అచ్చె జ్యోతిని కాంగ్రెస్ మహిళా మండల ఉపాధ్యక్షురాలిగా మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, మండల సెక్రటరీ కొలిపాక శంకర్, నాయకులు గోవిందుల ఆనంద్, అక్కపాక సతీష్, జాగరి సమ్మయ్య తదితరులున్నారు.

# ఐకెపి సెంటర్ల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట, మైదబండ, కేశనపల్లి, ఖమ్మంపల్లి, ముత్తారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎపిఎం పద్మ సోమవారం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్ధతు ధర పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సిసి రాధిక, ఎఇఓ సాగర్, ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత విద్య,వైద్యం కోసం పోరాడుతా

**హమాలీ సంఘానికి జిల్లా కేంద్రంలో స్థలాన్నిచ్చా**
**మళ్లీ గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తా**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నేను పేదల పక్షపాతినని,ప్రభుత్వ వైద్యాన్ని పేదల చెంతకు చేర్చానని,గూడు లేని పేదలకు డబుల్‌బెడ్‌రూం కట్టించి ఇచ్చానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం హమాలీ సంఘం వారు మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో వెంటే ఉంటామని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హమాలీ సంఘం మద్దతు ప్రకటించడం సంతోషకం ̃మన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి కంటే ముందు నుండే నేను పేదల పక్షాన ఉంటూ పేదలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానన్నారు.దానికి అదనంగా 100 పడకలతో నూతన ఆసుపత్రి నిర్మించామని,ఆసుపత్రిలోని ప్రసూతి, ఎముకలు,పిల్లల,శాస్త్ర చికిత్సలు కంటి పంటి విభాగాల తో పాటు అన్ని విభాగాలలో సేవలను మెరుగు పర్చామని, డాక్టర్,వైద్య సిబ్బందిని సైతం గణనీయంగా పెంచి ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా తీర్చిదిద్దామని, నేడు ప్రభుత్వ దవాఖానాలో ఏ వార్డు,ఏ విభాగంలో చూసిన నాణ్యమైన దారిద్య సేవలందుతున్నాయి.చిన్న రక్త పరీక్షా అయిన ప్రైవేట్ లోనే చేసుకోవాల్సిన దుస్థితి గతంలో ఉండేదని,కానీ చిన్నరక్త పరీక్షా కాది నుండి సిటి స్కాన్ వరకు నేడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తెచ్చామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హమాలీ సంఘం మద్దతు ప్రకటించడం సంతోషకర మన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిననాటి కంటే ముందు నుండే నేను పేదల పక్షాన ఉంటూ పేదలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పేదలకు లబ్ధిచేసే అవకాశం లభించిందన్నారు.పేద వర్గానికి అవసరమైన వైద్యం,విద్య సేవలు అందించడం, ఇండ్లు లేని వారికి ఇండ్లు,కట్టివ్వడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్లాలని,దీనిలో భాగంగా తొలుత పాత అందుబాటులోకి తెచ్చామన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని యాదవ సంఘం, హమాలీ సంఘం, ఎస్సీ కాలనీ నుంచి 40 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ నాయకులు దాసరి చంద్రమౌళి, కన్నూరి ఓదెలు, అల్లాడి యాదగిరి రావు, సత్యనారాయణ రావు తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మతి భ్రమించింది

**- కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి బాపుజీ**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు మతి భ్రమించి మాట్లాడుతున్నారాని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి బాపుజీ తెలిపారు. సోమవారం పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5న జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభలో కెసిఆర్ మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలకు స్థానం లేదని ప్రజలు ప్రాంతీయ పార్టీలకు ఆదరిస్తున్నారాని తెలపడం హాస్యస్పదమన్నారు. కెసిఆర్ తన పార్టీని టిఆర్ఎస్ నుండి భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీ అని ప్రకటించుకున్నారాని మహారాష్ట్రలో కూడా స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో వ్యక్తులను పోటీలో నిలబెట్టిన విషయాన్ని కెసిఆర్ మరిచిపోయారాని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జ్ఞాపకశక్తి పూర్తిగా నశించిపోయిందని ఇలాంటి సిఎంను ఎన్నుకుంటే రాష్ట్రంలో పరిపాలన ఇప్పటికే గాడి తప్పిందని ముందు ముందు రాబోయే రోజుల్లో ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. కెసిఆర్‌కు మతిమరుపు ఉందని ఆయనకు ఏది గుర్తుండడం లేదని ప్రజలు మతిమరుపుతో పాలించే పార్టీని కాకుండా హామీలను నెరవేర్చే పార్టీ అయిన కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రతి పౌరుడు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రాజన్నను దర్శించుకున్న ఎలక్షన్ వ్యయ పరిశీలకులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం కరీంనగర్, చొప్పదండి అసెంబ్లీ నియోజక వర్గ వ్యయ పరిశీలకుడు శివ శంకర్ దర్శించుకున్నారు. దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, వేములవాడ తహాశీల్దార్ మహేష్ కుమార్, ఆర్ఐ సతీష్ కుమార్‌లు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త :



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జూలపల్లి వారి ఆధ్వర్యంలో కోనరావుపేట,కుమ్మరికుంట,పెద్దాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సిబ్బంది తో సీఈవో సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ తేమశాతం 17 శాతం ఉండే విధంగా రైతులు తాలు,తప్ప లేకుండా చూసుకోవాలని గ్రేడ్ ఏ రకం 203/- రూపాయలు,సాధారణ రకం 2183/- రూపాయలుగా ధరలు ఉన్నాయని,ధళిరులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్,శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, సోనియమ్మ రుణం తీర్చుకోవాలని తెలంగాణ పిసిసి కార్యదర్శి పెర్క శ్యాం అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు నవంబర్ 30 కోసం ప్రజానీకం ఎదురు చూస్తున్నారని, ప్రజలు కళలు గన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. పెద్దపల్లిలో ప్రజా నాయకుడు విజయరమణా రావును భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటుకు యువత కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ సమస్యను కాంగ్రెస్ పరిష్కరిస్తుందని, రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ ఎస్‌కె.అక్బర్ అలీ, టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ పెర్క సంతోష్, సుల్తానాబాద్ మండల బిసి సెల్ అధ్యక్షులు మేకల పోచాలు, కనుకుల గ్రామ ఎంపిటిసి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివేక్, కొలిపాక శ్రీకాంత్, షేక్ బాబర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల సునామి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు సునామి కొనసాగుతుంది.రోజురోజుకు ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగహంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు చేరడంతో ఇంటిదగ్గర జాతరలా కనిపిస్తుంది. సోమవారం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు రౌతు సురేష్ సంజీవ్ బంద రాజు,మాధవి, రైతు కుమార్,దాసరి మల్లేష్,గర్రెపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్,బిజెపి నాయకులు సున్నిత్ మణిదీప్,బైరగోని సాయికృష్ణల తో పాటు 20 మంది యువకులు,జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకుడు పాలగాని శ్రావణ్,కత్తెర్ల సతీష్,కోరుకంటి కృష్ణ నిశాంత్‌రెడ్డి, హాయ్ మహేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి విజ్జన్న పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నార న్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని పార్టీలోకి వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారనీ మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని, మంగపేట, కూనారం, తెనుగుపల్లి గ్రామాల నుండి సోమవారం గ్రామాల నుండి బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి తాళ్ళపెల్లి రామస్వామి,సిర్ల కనుకయ్య, స్వామి,బీంపల్లి కొమురయ్య, వడ్లకొండ సత్తయ్య, కెక్కెర్ల రాజమల్లు,రామస్వామి,గుర్రం మల్లయ్య, బుర్ర మొండయ్య, ఆంజనేయులు,నజీర్,సత్తయ్య, రాములు,రాజయ్య, రాజేందర్,చుంచు గట్టయ్య, చంద్రయ్య, రమేష్,లచ్చయ్య, ఈర్ల మల్లయ్య,కిణ్ణయ్య,రంగయ్య, చుంచు గట్టయ్య, శ్రీనివాస్, శేఖర్, ప్రశాంత్, తిరుపతి, రాజు, భాస్కర్,సురేష్,రాజేందర్,రమేష్,సది,రాజయ్య,సతీష్‌లతో పాటు పెద్ద ఎత్తున యువకులు,మహిళాలకు స్వాగతం తెలుపుతూ విజయరామరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంట గ్యాస్ 500/- రూపాయలకు అందించడం జరుగుతుంది. ఈ బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలు అధిక ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వారి స్వార్థ ప్రయోజనల కోసమే అతనికి ఆ పదవి అవసరం అలాగే నియోజకవర్గంలో ఉన్న సహజ వనరులను దోచుకోవడం తప్ప ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదు. దయచేసి ప్రజలు ఆలోచించవాల్సిన సమయం వచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో మెట్లచిట్టాపూర్, జగ్గాసాగర్, ఆత్మకూర్, సత్తక్కపల్లి గ్రామాల్లో వరిధ్యానం కొనుగోలు కేంద్రాలను సోమవారం డిటిసిఎస్ ఉమాపతి, సెర్ప్ ఎపిఎం విమోచనతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రైతులు ధాన్యంను ప్యాడ్ క్లీనర్ల ద్వారా శుద్ధి చేసుకోవాలన్నారు. ఆరబెట్టిన ధాన్యంను మా త్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిలు ఆశోక్, వెంకటరమణ, శ్రీనివాస్, పురుషోత్తం, ఏఈఓలు, పంచాయితీ కార్యదర్శిలు, విఓఎలు, సిఆర్‌పిలు, గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు, కొనుగోలు కమిటి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో బిఎస్‌పి అభ్యర్థి గోలి మోహన్ ప్రచారం



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం తిమ్మాపూర్‌గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి గోలి మోహన్ సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఏకగ్రీవ తీర్మాణం చేసి గోలి మోహన్‌ను బిఎస్‌పి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రామన్నపేట గ్రామంలో కూడా పెద్ద ఎత్తున బిఎస్‌పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన నాటి నుంచి బిసిలకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదని అన్నారు. బిసి బంధు అంటూ బిసిలను మోసం చేశారని అన్నారు. దళిత బంధు అంటూ ఎస్సీలను ఓట్ల యంత్రాలుగా మార్చారని అన్నారు. ముదిరాజ్‌లకు బిఆర్‌ఎస్ ఇప్పటి వరకు ఏ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడంపై మండిపడ్డారు. బిసిలను అడ్డు పెట్టుకొని గెలిచిన దొర బిసిలే చైతన్యవంతమై దొరను గద్దె దింపాలన్నారు. డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిసిలకు 60 సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. ముదిరాజ్‌లకు సీట్లు ఇచ్చినటువంటి ఏకైక పార్టీ బిఎస్‌పి అని అన్నారు. 40లక్షల ఉద్యోగులను పొట్టన పెట్టుకున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు కోరుట్ల రమేష్, పసుల రవీందర్, బిఎస్‌పి నాయకులు ముదిగంపల్లి బాబు, అశోక్, హరీష్, తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బిఆర్‌ఎస్‌లో చేరిన ఎన్ఆర్ఐ తోట రాంకుమార్



వేములవాడ, ప్రభాతవార్త.ప్రముఖ వ్యాపారవేత్త ఎన్ఆర్ఐ, టిఆర్‌కె ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రాంకుమార్ సోమవారం మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలో యువ సమ్మేళనం బహిరంగ సభ వేదికపైన కెటిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోట రాం కుమార్ మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గెలుపు కోసం సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వ్యాపార వేత్త తోట రాంకుమార్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని కెటిఆర్ అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

– రైతు సంక్షేమం సంఘ మండల అధ్యక్షులు పెంటయ్య



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని చందుర్తి మండల రైతు సంక్షే సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం చేస్తూ రైతులను అన్యాయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలలో గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నేటికీ ధాన్యం తూకం వేయడం లేదని అన్నారు. ఎన్నికల కోడ్ సాకుగా చూపుతూ ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారని అన్నారు. ప్యాక్స్ పాలక వర్గంలో ఉన్న డైరెక్టర్లు దళారుల రూపంలో ధాన్యం తూకం వేస్తూ రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్దకు వెళ్లి ఓట్లు ఏ విధంగా అడుగుతున్నారని ప్రశ్నించారు. గత నెల రోజులుగా ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలం కేటాయించాలంటూ పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన అధికారులు పట్టించుకోలేదని అన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు దీనికి సమాధానం చెప్పిన తర్వాతే రైతులను ఓట్లు అడగాలని, లేకపోయినట్లయితే రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు.

## పల్లెల్లో జోరుగా ప్రచారం చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

– చిన్నలింగాపూర్‌లో గడప గడపకు ప్రచారం చేసిన ఎంపిపి పడగల మానస



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.తంగళ్ళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్, బాలమల్లుపల్లె, తంగళ్ళపల్లి గ్రామాల్లో బిఆర్‌ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు చిన్న లింగాపూర్ గ్రామంలో ఎంపిపి పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీలు ఇంటింటా ప్రచారం నిర్వహించి, కెటిఆర్‌ను లక్షకు పైగా మెజారిటీతో గెలిపించి, కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అనిత, అవినాష్ రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు రోజా, దేవేందర్, నాయకులు రాజేశ్వర రావు, కస్తూరి తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, కందుకూరి రామా గౌడ్, విజయేందర్ రెడ్డి, బండి జగన్, నరేష్, వర్కాల మల్లేశం, జగత్, నవీన్ రెడ్డి, చందు, హమీద్, అనిల్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఎన్నికల వేళ బిఆర్‌ఎస్‌కు బిగ్ షాక్

టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు, 14వ వార్డు కౌన్సెలర్ పార్టీకి రాజీనామా
– కాంగ్రెస్‌లో చేరిక



వేములవాడ, ప్రభాతవార్త.
ఎన్నికల వేళ బిఆర్‌ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. కెటిఆర్ పర్యటన రోజే పార్టీ పట్టణ అధ్యక్షులు, ఆయన సతీమణి, 14వ వార్డు కౌన్సెలర్లు బింగి మహేష్ పార్టీకి రాజీనామా చేశారు. అదే రోజు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఊప పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సతీమణి కో ఆప్షన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీలో గుర్తింపు లభించడం లేదని, సీనియర్లను పట్టించుకోవడం లేదని, అందువల్లే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనుపై ప్రత్యేక అభిమానం ఉందని, ఆయన గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి రామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

– జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు


తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ బిఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి రామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సిరిసిల్ల అభివృద్ధి రామన్నతోనే సాధ్యమని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ప్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, రామచంద్రం, ప్రమోద్, భాగయ్య, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తంగళ్ళపల్లిలో కాంగ్రెస్ నాయకుల గడప గడపకు ప్రచారం

చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను ఆదరించాలని ఓటర్లకు విజ్ఞప్తి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను ఆదరించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిన యువకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త. తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా ఎల్లారెడ్డిపేటలో జరుగుతున్న బిఆర్‌ఎస్ యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి యువకులు బైక్ ర్యాలీలు తీస్తూ సోమవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉండి, కారు గుర్తుకు ఓటు వేసి రామన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

## ఓటమి భయంతో దిగజారుతున్న కాంగ్రెస్

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ఈనెల 7న మంథనిలో జరిగే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభస్థలి వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభతో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు గ్రామస్థాయలోకి తీసుకెళ్లాలని ఆన్నారు. ఈనెల 30న జరిగే పొలింగ్‌లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుందని చివరి ప్రయత్నంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను డబ్బుల సంచులతో కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి 50వేల ఓట్లు కూడ రావని తెలుసుకున్న కాం గ్రెస్ నాయకులు నీచరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ అభ్యర్థి 20 ఏండ్లలో చేయలేదన్నారు. నియోజకవర్గలో బిఆర్ఎస్ నాయకుల ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా కండువాలు కప్పుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎంతో విశ్వాసం ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన పథకాలకంటే చెప్పని పథకాలు కూడ అమలు



చేస్తున్నారని ఆయన అన్నారు. బిసి బిడ్డగా నాలుగవ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం రావటం నా అదృష్టమన్నారు. తాను నియోజకవర్గం ప్రజలకు చేసిన అభివృద్ధి సేవాకార్యక్రమాలను చేశానని తాను చేసిన సేవా కార్యక్రమాలే తనను గెలిపిస్తాయన్నారు. నేడు జరిగే ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభను నియోజకవర్గంలోని ప్రజలు, మహిళలు, యువకులు, రైతులు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయం వంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, జక్కుల రాకేశ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా నిరంజన్

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల యూత్ కా ంగ్రెస్ ఉపాధ్యక్షునిగా బాపూజీ నగర్‌కు చెందిన కొంతం నిరంజన్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు ఆయన కు నియామాక పత్రం అందించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ ఎస్‌సిసెల్ కార్యదర్శిగా బొగె రమేష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమిని గౌడ్, కుక్క రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో సోమవారం బిజెపి పార్టీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ మద్ధతుగా ఇంటి ఇంటికి ప్రచారం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఇంద్రాసేనా రెడ్డి, వార్డు సభ్యులు మాడ చొక్కారెడ్డి, బూత్ అధ్యక్షులు పైడిపల్లి సదానందం, రామగిరి సంపత్, కోరెం ఆదిరెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు మడ్డి సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, అంబాల సురేష్, కోడూరి నరేష్, మోరే సమ్మయ్య, కత్తరమల్ల సంజీవ్, మడుగుల వెంకట్ రెడ్డి, క్యదరి, కుమారస్వామి, బోడ అనిల్, హరి, ప్రితం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో కిసాన్‌సెల్ కార్యదర్శికి సన్మానం


కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా సహాయకార్యదర్శిగా ఎంపికైన జంగిలి కొమురయ్యను జూలపల్లి గ్రామ రైతు సంఘం ఆధ్వర యంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపైన పోరాటం చేసి వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు పెరటి రాంరెడ్డి, గడ్డం మల్లయ్య, చిట్యాల రాజమల్లు, నందయ్య, బండ రాజేశం, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపేలక్ష్యంగా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమినిగౌడ్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో యూత్‌కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు గెలుపుకోసం కృషిచేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఆదరణచూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒంటికి ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకెళ్లే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి సోమవారం బారీ సంఖ్యలో కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ముత్తారం మండల కేంద్రం నుండి 50మంది కార్యకర్తలు అదేవిధంగా రామగిరి, కమాన్‌పూర్, మహాదేవపూర్, కాటారం మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ చేరారు. బిజెపి నాయకుడు దుర్గం తిరుపతితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పుట్ట మదు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒకకరు కృషిచేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక



మంథని - ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి క్రీడలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఎంపికైనట్లుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మంథని ప్రభుత్వ కళాశాలలోని క్రీడా మైదానంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అండర్ 17, అండర్ 19 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించగా 35మంది క్రీడాకారులు హజరుకాగా 10మంది క్రీడాకారులు ఎంపికైనారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఉష, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఎస్‌జిఎఫ్ జోన్ కార్యదర్శి మాధురి, టెన్నిస్ అసోషియేషన్ సభ్యులు మంథని జగదీశ్వర్, బొజ్జ విజయ్‌కుమార్, అట్టెం రాజు, సీనియర్ క్రీడాకారులు పోలు కృష్ణ, పోతరవేన వినోద్, కనుకుంట్ల స్వామి తదిరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ ఎంపిపి లక్ష్మిరాజం

## కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకుడు మంథని మాజీ ఎంపిపి నారమల్ల లక్ష్మిరాజం సోమవారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మిరాజంకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువాకప్పి ఆయనతో పాటు వారి అనుచులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ఇంటలిజెన్సీ వర్గాలు సైతం తేల్చిచెపుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ హయంలోనే రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండ శంకర్, మాజీ సర్పంచ్‌లకు



సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనినివాస్‌యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పెంద్రు సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, గోటికార్ కిషన్, జనగామ నర్సింగరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలతో పేదలకు సంపూర్ణ న్యాయం

## కాంగ్రెస్‌పార్టీ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేదలకు సంపూర్ణంగా న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు అన్నారు. సోమవారం మండలంలోని చిన్నఓదాల, గోపాల్‌పూర్ గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర వ్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారనే పేదలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల అన్నివిధాలుగా ఇబ్బందులకు గురైనారని కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపుకు గురవుతున్న గ్రామాల గురించి రైతుల గురించి ముఖ్యమంత్రి కెసిఆర్ ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఇటీవలి వరదల మూలంగా నష్టపోయిన రైతాంగానికి ఇంతవరకు పంటనష్ట పరిహారం చెల్లించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అదిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ



రాజ్యం వస్తుందని ప్రజలు స్వేచ్చాగా జీవించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజయ్య, జనగామ రత్నదీప నర్సింగరావు, మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు అయిలి శ్రీనివాస్, పార్వతి కిరణ్, పర్శవేన మోహన్‌యాదవ్, మాదరవేన పర్వతాలు యాదవ్, చంద్రు రాజమల్లుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురటం ఖాయం

## మంథని బిజెపి అభ్యర్థి సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురటం ఖాయమని మంథని ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని మంథని బిజెపి అభ్యర్తి చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని లో ఆయన నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తొలుత నామినేషన్ పత్రాలను స్థానిక బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ఉంచి పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మంథనిలో కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపి ఉందని ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అవినీతి రహిత పాలనను తాము అందిస్తామన్నారు. మంథని నియోజకవర్గంలో అన్నిరకాల వనరులు ఉన్నను అభివృద్ధి మాత్రం జరగటం లేదని కేవలం నాయకులు మాత్రమే అభివృద్ధి చెందుతున్నారని ప్రజలను విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ గొప్పగా చెపుకునే కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి ఒరిగిన మేలు ఏమిలేదన్నారు. ఈ ప్రాంతంలోని రైతులకు, కార్మికులకు సరైన న్యాయం జరగాలంటే బిజెపి పార్టీని మంథనిలో



గెలిపించాలన్నారు. మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు అంకితభావంతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్యప్రకాశ్, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, నాయకులు రాజేందర్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్‌తో పాటు పలువురు నాయకులుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం గాజులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుమారస్వామి సోమవారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు శ్రీధర్‌బాబు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకిత భావంతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మండల ప్రచార కన్వీనర్ ఒడా ్నల



శ్రీనివాస్,నాయకులు మంథని సత్యం,నూకల బానయ్య, పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



# రైతులు మద్దతు ధరను ఉపయోగించుకోండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు మద్దతు ధరను ఉపయోగించుకోవాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ్‌లాల్ అన్నారు. సోమవారం మంథని పిఏసిఎస్ ఆధ్వర యంలో ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లో ట్రాన్ ్సపోర్ట్లు, గన్నీ తదితర సమస్యలు రాకుండా చూడాలన్నారు. నిర్ధేశించిన నాణ్యత ప్రమాణాలమేరకు రైతులు తేమ 17శాతం కలిగినధాన్యాన్ని తీసుకరావాలన్నారు. ఏగ్రేడ్‌కు రూ. 2,203, సాధారణ రకానికి రూర. 2,183 మద్దతు ధర కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాకార అధికారి శ్రీమాల, పౌరసరఫరాల డిఎం శ్రీకాంత్‌రెడ్డి, డిటి గిరి ప్రసాద్, ఆక్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త




మంథని అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాయలంలో ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ అందించారు. ఆయన తో పాటు ప్రపోజల్ చేసి వారిలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, కొండపాక సత్యప్రకావ్, పోతరవేణ క్రాంతికుమార్ ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నిక కోడ్ నిబంధనలను ఉల్లం ఘించి నం దుకు మంథని మండల బిఆర్ఎస్ నాయకులపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదైంది. శంకర్‌గౌడ్‌తో పాటు మరొకరిపైన పలు సెక్షన్ల కింద కేసు నమోదైనది. మంథని ఎన్నికల రిటరి ్నంగ్ అధికారికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయగా రిటర్ని ంగ్ అదికారి ఫిర్యాదు మమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# లక్ష్మణ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపిస్తే వేములవాడను దత్తత తీసుకుంటా





- ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేవలం లక్ష్మీ నర్సింహ రావు కోసం కాదు... కెసిఆర్ కోసం
- కెసిఆర్ అంటేనే భరోసా, భవిష్యత్ - ఈ ఎన్నికలు ఇద్దరి వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు, రెండు పార్టీల మధ్య జరుగుతున్నవి - ఢిల్లీ దొరలకు, 4.5 కోట్ల తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి
- తెలంగాణ భవిష్యత్ ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీలో ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు, అప్రమత్తంగా ఉండండి
- సెంటిమెంట్లు, అయింట్మెంట్లకు లొంగకండి - సేవ చేసే వ్యక్తిగా ముందుకు వస్తున్న లక్ష్మణ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించండి
- వేములవాడ పట్టణంలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు
- కెటిఆర్ అంటే సామాన్య వ్యక్తి కాదు, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్: ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావును భారీ మెజారిటీతో గెలిపిస్తే వేములవాడ నియోజక వర్గాన్ని దత్తత తీసుకుంటానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. సోమవారం వేములవాడ పట్టణంలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనానికి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేవలం ఇద్దరి వ్యక్తుల మధ్యనో, లక్ష్మీనర్సింహ రావు కొరకు జరుగుతున్న ఎన్నికలు కావు, ఉద్యమ నాయకుడు సిఎం కెసిఆర్ కొరకు జరుగుతున్న ఎన్నికలు, రెండు పార్టీల మధ్యన జరుగుతున్న ఎన్నికలు, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వచ్చి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు, ఢిల్లీ దొరల తెలంగాణ కావాలో, 4.5 కోట్ల ప్రజల తెలంగాణ కావాలో ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన అన్యాయాలకు వ్యతిరేకంగానే తెలంగాణ ఉద్యమం మొదలైంది. తెలంగాణ ఎవరో ఇచ్చింది కాదు, ఎంతో మంది ఉద్యమకారులు బలిదానాలు చేసుకొని, త్యాగాలు చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించింది తప్పితే, తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని గుర్తుంచుకోండని అన్నారు. తెలంగాణ భవిష్యత్‌కు భరోసా కల్పించే నాయకుడు సిఎం కెసిఆర్ అని, అలాంటి నాయకుడు గెలిస్తేనే భవిష్యత్ తెలంగాణ గల్లీలలో ఉంటుందని, లేదంటే ఢిల్లీ దొరలకు గులాం అనాల్సిందే. లక్ష్మి నరసింహ రావు అన్ని విధాలుగా బాగుండి, సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నాడు తప్పితే, గుడిని, గుడిలో శివ లింగాన్ని మింగాలని రావడం లేదు, లక్ష్మణ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించండి, వేములవాడ నియోజక వర్గాన్ని దత్తత తీసుకుంటాను, గెలిచిన వెంటనే నేను కూడా వేములవాడకు ఎమ్మెల్యేగా పని చేస్తాను అని హామీ ఇచ్చారు.

**తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కెటిఆర్: ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

తమ యువ నాయకుడు కెటిఆర్ కేవలం వ్యక్తి కాదు, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్. యువకుల భవిష్యత్ బాగుండాలని, ప్రపంచంలోని చాలా దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకు వచ్చి ఈనాడు ఐటికి కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్‌ను మార్చిన ఘనత కెటిఆర్‌కు దక్కుతుంది. కెటిఆర్ వంటి నాయకుడు మా దగ్గర లేడని, చాలా దేశాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌లో 11 మంది ముఖ్యమంత్రులు అనుకుంటూ, కుర్చీ కోసం కొట్లాడుకుంటున్నారు. కానీ మాకు ఒకే ఒక్క నాయకుడు సిఎం కెసిఆర్. యువకులు గర్జించే సమయం ఆసన్నమైంది. ఒక్కసారి ఆలోచించండి. మోసపోయి గోసపడద్దు. ప్రపంచాన్ని మార్చే శక్తి యువతలో ఉంది. ఇప్పటికే రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1.60లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. 88వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయి. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. వచ్చే 5 ఏళ్లలో ఎవరూ ఊహించని రీతిలో వేములవాడ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, నిజామాబాద్ రూర్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, విద్యార్థి జెఎసి నాయకులు మందల భాస్కర్, దరువు మల్లన్న, జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకుడు మనోహర్ రెడ్డి, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజులతోపాటు ఆయా మండలాల యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతోపాటు సుమారు 20వేల మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటిఆర్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకుడు రాజు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, మంత్రి కెటిఆర్ రాజుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు, బలోపేతానికి కృషి చేయాలని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.

# విలాసవంతమైన జీవితాలు గడపడానికి అన్‌లైన్ ఉద్యోగల పేరుతో మోసాలు

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు
- కారు,నగదు, పోన్లు, సిమ్ కార్డులు , చెక్ బుక్‌లు, ఎటిం కార్డులు స్వాధీనం



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** విలాసవంతమైన జీవితాలు గడపడానికి బ్యాంకు రుణాలు,అన్‌లైన్ ఉద్యోగాల పేరుతో సైబర్ మోసాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ నిందితుల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బ్యాంక్ లోన్ రానివారిని,సివిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి మాయ మాటలతో లోన్ ఇపిస్తామని వారి దగ్గర డబ్బులు తీసుకోని విలాసవంతమైన జీవితాలు గడపతున్నారని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేయడం జరిగందని అన్నారు. జస్ట్‌డయల్ అఫ్ ఏజెంటుగా పని చేసిన ధనవాత్ రాజు నంబర్ ద్వారా రుణాలు అవసరం ఉన్న వాళ్లకు పోన్ కాల్ చేస్తు మోసాలకు పాలుపడుతన్నారు. గంభీరావు పేట చెందిన ముక్తవరం పద్మావతి వెళ్ళగా పద్మావతి రమేష్ ఎస్‌బిఐ మాదాపూర్ బ్యాంకు మేనేజర్ సుధీర్ రెడ్డి అని రాజు ఎస్బిఐ ఫీల్డ్ ఆపీసర్ రాముగా పరిచయం చేసుకోని బ్యాంకు నుండి 26 లక్షల రుపాయలు రుణం ఇప్పిస్తాం అని మాయమాటలు చెప్పి పద్మావతితో ప్రాసెసింగ్ ఫీజు లోన్ లాగిన్ పేమెంట్ కోరకు ఇనూరెన్స్ అని ఫీ అడుగి వివిద దపాలుగా పద్మావతి రమేష్ లను నమ్మించి 3 లక్షల 58వేల 785 రూపాయలు రమేష్ యొక్క బ్యాంక్ బదిలి చేశారు.నల్గోండ జిల్లా రమేష్,రాజు అవసరం కోరకు పద్మవతికి ఫోన్ చేసి 22 వేలు డబ్బులు పంపిచాలని తెలుపుగా అనుమానం వచ్చి గంభీరావు పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ శశిధర్ రెడ్డి,సైబర్ క్రైం అర్ఎస్ ఐ జునైదు,ఎస్ ఐ మహేష్,అధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసుకోని దర్యాప్తు చేయగా కార్ వచ్చిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు.వారి నుండి కారు, 3ఫోన్‌లు, 5 సిమ్ కార్డులు, లక్ష యాబై వేళా రుపాయల నగదు స్వాదినం చేసుకొని రిమాండ్ తరలించడం జరిగిందని అన్నారు.వీరిపై సైబరాబాద్ అల్వాల్ ,బేగంపేట,గోపాలపురం పిఎస్,మహంకాళి పిఎస్, రాజేంద్రనగర్ పిఎస్ కామరెడ్డి ,ఖమ్మం, పోలీస్ స్టేషన్‌లలో 15 కేసులు నమోదు కాగా పలు కేసులలో జైలు జీవితం గడిపారని అన్నారు. రుణాలు, ఉద్యోగాల పేరిట 20లక్షల మోసం చేయడం జరిగిదంని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ శశి ధర్ రెడ్డి,మహేష్, జునైద్, కానిస్టేబుల్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# రెచ్చగొట్టి కాదు.. పనులు చేసి ఓట్లు అడగండి

- కరీంనగర్‌లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ - మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజలను రెచ్చగొట్టి కాదు అభివృద్ధి పనులు చేసి ఓట్లు అడగండి అని బీజేపీ నాయకులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ హితవు పలికారు. సోమవారం కరీంనగర్‌లోని తన నివాసంఓల మంత్రి గంగుల కమలాకర్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తనపై చేసిన ఆరోపణలపై మంత్రి గంగుల స్పందించారు. రాజాసింగ్ అహంకార పూరితంగా, అసంబద్ధంగా మాట్లాడారాని అన్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బండి సంజయ్‌కు హెలికాప్టర్ ఇస్తే, ఆయనని గెలిపించేందుకు మరో నాయకుడు రాజాసింగ్ వచ్చారని విమర్శించారు. ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే రాజాసింగ్ దొందూ దొందే అని అన్నారు. బీజేపీ పార్టీ నిషేదిత అభ్యర్థి రాజాసింగ్ కాళ్లు పట్టుకుంటే మళ్ళీ పార్టీలోకి తీసుకున్నారని ఆరోపించారు. బండి సంజయ్‌కు పోటీ చేయడం ఇష్టం లేకపోయినా టికెటిచ్చి బలికా బకరా చేసారనీ విమర్శించారు. రాజాసింగ్ రాసుకో.. బండి సంజయ్ మూడోసారి మూడో స్థానమే అని వాక్యనించారు. కరీంనగర్ ఎన్నికల ప్రచారానికి రాజాసింగ్ రావడంతో బండి సంజయ్ గ్రాఫ్ రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయిందన్నారు. కరీంనగర్‌లో ఉన్న ఒక్క రోడ్డైనా గోషామహల్‌లో ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చేసిన అభివృద్ధి పనులు చెప్పి ఓట్లు అడుగుతున్నామని స్పష్టం చేశారు. బండి సంజయ్ ఎప్పటి మాటలో ఇప్పుడు చెబుతుంటే అందరూ నవ్వుతున్నారని తెలిపారు. నాకు మొదటి రోజు బీ ఫారం ఇవ్వలేదని అడుగుతున్న బండి సంజయ్ మొదటి రోజు ఎందుకు నామినేషన్ వేయలేదని ప్రశ్నించారు. రాజాసింగ్ గెలుపు ఈ సారి కష్టమని, తను సమర్థుడైతే బీజేపీ ఎందుకు పక్కన పెట్టిందన్నారు. డిసెంబర్ 3న వచ్చే ఎన్నికల ఫలితాల్లో బండి సంజయ్, రాజాసింగ్ ఓటమి పాలవబోతున్నరని జోస్యం చెప్పారు. ఎంపీగా బండి సంజయ్ పని చేయలేదు, కాబట్టే ప్రజలు ఓడించబోతున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌ను స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవద్దన్నారు. ఓట్లు అడిగే పద్ధతి ఇది కాదనీ, బీజేపీ నాయకులు ఏం పని చేశారో చెప్పి ఓట్లు అడుక్కోడన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో రాజాసింగ్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సంజయ్‌ను తీస్తే ఎందుకు మాట్లాడలేదనీ అన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్టు కింద రేషన్ కార్డులు ఇవ్వాల్సింది రాష్ట్ర ప్రభుత్వం కాదు, కేంద్రం ఇవ్వాలన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు 90 లక్షల రేషన్ కార్డులుంటే 54 లక్షల కార్డులకే కేంద్రం ఒప్పుకుందని, మిగతావి రాష్ట్రమే ఇస్తుందన్నారు. ఇప్పటివరకు కేంద్రం ఒక్క కొత్త కార్డు కూడా మళ్ళీ మంజూరు చేయలేదన్నారు. 35 లక్షల 67వేల రేషన్ కార్డులకు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు భరించి బియ్యం ఇస్తుందన్నారు. కేంద్రం ఇవ్వకపోయినా రాష్ట్రంలో కొత్తకార్డులు మంజూరు చేస్తూనే ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆరు లక్షల పైచిలుకు కొత్త కార్డులు ఇచ్చామన్నారు. బండి సంజయ్ నామినేషన్‌కు 500 మంది కూడా రాలేదని తెలిపారు. సంజయ్ పనులు చేయలేదని, తప్పయింది అని ప్రజలకు చెప్పి, ఇకపై పనులు చేస్తానని చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. కరీంనగర్ నియోజకవర్గంలో గెలిచేది బీఆర్ఎస్ అని అన్నారు. 2014, 2018లో వచ్చిన మెజార్టీ కంటే మరింత మెజార్టీతో గెలుస్తానని స్పష్టం చేశారు. ఇక్కడ బీజేపీ ఓడిపోయి తీరుతుందని, ప్రజలు విధ్వంసాన్ని కోరుకోవడం లేదన్నారు. పెద్ద లీడర్ అనుకున్నా బండి సంజయ్, రాజాసింగ్‌ను నామినేషన్ వేయడానికి తెచ్చుకున్నప్పుడే చిన్న లీడర్ అని తెలిసిపోయిందన్నారు. అహంకారం మాకు లేదన్నారు. ఎంఐఎంకు కరీంనగర్ మేయర్ పదవి ఇస్తారని 2018 లోనూ ప్రచారం చేశారని, ఈసారి కూడా అలాంటి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వచ్చే కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారాని స్పష్టం చేశారు. ప్రెస్ మీట్‌లో నగర మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**మంథని - ప్రభాతవార్త:** మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులోని అంతర్‌జిల్లా చెక్‌పోస్టు వద్ద పోలీసులు సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ప్రయాణిస్తున్న వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు వాహనం దిగి పోలీసులకు సహక రించారు. శ్రీదర్‌బాబు వెంట ఎంపిపి కొండ శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

